11th YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, శ్రేయోభిలాషులకు ...
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 84 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప ఆదివారం 30 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :84 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA SUN 30 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# అమరావతి అంతులేని కథ..

## చంద్రబాబుపై అంబటి రాంబాబు ఫైర్



- అమరావతి భూసేకరణపై మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు
- చంద్రబాబు అధికారంలోకి రాగానే భూముల ధరలు తగ్గాయన్న అంబటి
- రాజధాని పేరుతో చంద్రబాబు దోచుకుంటున్నారని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విస్తరణ కోసం ప్రభుత్వం మరోసారి భూసేకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. అమరావతి కథ ఒక అంతులేని కథలా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు.రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఇప్పటికే రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాల భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని గతంలో చంద్రబాబు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ భూసేకరణకు ఎందుకు సిద్ధమవుతున్నారని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయాల వల్ల అమరావతి రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, పదేపదే భూసేకరణ అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

# ఏపీకి కొత్త సీఎస్..

## 2026 మార్చి నుంచి బాధ్యతలు

- ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్
- 2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు
- పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది.మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.



## ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ

- ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!
- ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ
- సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరునే బప్పంగా పెట్టినట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం

వివరాలు 2లో..

### తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా

# రెండో విడత సేకరణ ఎందుకు

## రెండో విడత అమరావతి భూసేకరణ: చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు

- ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాదా అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు
- రాజధాని భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపిస్తోందని ఆరోపించారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు.తొలి విడతలో ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాల్లో అభివృద్ధి జరిగిపోయిందని చంద్రబాబు భ్రమల్లో ఉన్నారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు.దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా,

వివరాలు 2లో..



## హిందూపురంలో బ్రాహ్మణి పర్యటన..

### పాఠశాలలకు హెరిటేజ్ విరాళాలు

- హిందూపురంకు వస్తే పుట్టింటికి వచ్చినట్టే ఉంటుందన్న బ్రాహ్మణి
- హిందూపురం అంటే నందమూరిపురం అని వ్యాఖ్య
- హెరిటేజ్ ఫుడ్స్ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

**పెన్ పవర్ డెస్క్:**హిందూపురం నియోజకవర్గానికి రావడం తన పుట్టింటికి వచ్చినంత ఆనందంగా ఉందని ఐటీ, విద్యాశాఖ

వివరాలు 2లో..

## 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు



- పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు.. ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు
- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

# విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం




- కేజీహెచ్ గుండె జబ్బుల విభాగంలో అగ్ని ప్రమాదం
- ఏసీలో షార్ట్ సర్క్యూట్‌తో దట్టంగా అలుముకున్న పొగలు
- వార్డులోని 45 మంది రోగులను సురక్షితంగా తరలించిన సిబ్బంది

**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో పెను ప్రమాదం తృటిలో తప్పింది. గుండె జబ్బుల చికిత్సా విభాగంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో రోగులంతా సురక్షితంగా బయటపడ్డారు.వివరాల్లోకి వెళితే, గుండె జబ్బుల విభాగానికి చెందిన ఆఫీస్ రూమ్‌లోని ఏసీ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వార్డు మొత్తం దట్టమైన

వివరాలు 2లో..

## బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు: సిద్ధరామయ్య, ఇంకొంతకాలం వేచి చూస్తా: డీకే శివకుమార్

- బ్రేక్ ఫాస్ట్ భేటీలో పాల్గొన్న సిద్ధరామయ్య, డీ.కే. శివకుమార్
- తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవన్న సిద్ధరామయ్య
- అధిష్ఠానం వేచి చూడమన్నది.. ఇంకొంతకాలం వేచి చూస్తానన్న డీకే శివకుమార్



**పెన్ పవర్ డెస్క్:**అధిష్ఠానం సూచనల మేరకు డీకే శివకుమార్, తాను బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని, కానీ ఏ విషయంపై చర్చించలేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ఇరువురు నేతలు కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని అన్నారు.

వివరాలు 2లో..

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

- పిన్నెల్లి సోదరులు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులని ఆరోపణ
- అధికారాన్ని అడ్డు పెట్టుకుని కన్నూమిన్నూ కానకుండా పెట్రేగిపోయిన అరాచక శక్తి అని ఆగ్రహం
- మాచర్లను రావణకాష్టంలా మార్చేసి, ప్రజలపై దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని విమర్శ

వివరాలు 2లో..



## వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్..

### అమరావతి రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామన్న పెమ్మసాని

- అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ భేటీ
- వాస్తు సమస్యలున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు
- నెల రోజుల్లో హెల్త్ కార్డులు, పెన్షన్ల సమస్యల పరిష్కారానికి హామీ

**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతి రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తొలిసారి సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. ఈ భేటీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,

వివరాలు 2లో..



# ఎడిటర్ వ్యూ

## అమరావతికి రెండో దశ భూసేకరణ అభివృద్ధి వేగం కోసం కీలక అడుగు

ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి నిర్మాణం పట్ల మరలా చైతన్యం కనిపిస్తోంది. రాజధానిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రెండో దశ భారీ భూసేకరణకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల స్పష్టంచేసినట్లుగా, భవిష్యత్తు పెట్టుబడులు, అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్‌సిటీ, రైల్వేస్టేషన్ వంటి మౌలిక సదుపాయాల నిర్మాణానికి విస్తృత భూములు తప్పనిసరి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలకంగా నిలిచింది. రాజధాని ప్రాంతం పరిధిలోని ఏడు గ్రామాల్లో 16,666 ఎకరాల భూసేకరణకు సీఆర్డీఏకి అనుమతి ఇస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ భూములతో కలిపి రెండో దశలో మొత్తం 20 వేల ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా అమరావతి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సమగ్రంగా సిద్ధం చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేసినట్లు స్పష్టమవుతోంది. ఏ ఏ ప్రాంతాల్లో భూసేకరణ కేబినెట్ సమావేశంలో భూసేకరణ చేపట్టే గ్రామాలను సవివరంగా పరిశీలించినట్లు సమాచారం. వైకుంఠపురం, పెదమద్దూరు, కర్లపూడి, హరిశ్చంద్రపురం, వడ్డమాను, పెదపరిమి, ఎంద్రాయి గ్రామాల్లో భూ లభ్యత, యాజమాన్య రికార్డులు, అభ్యంతరాల స్థితి వంటి అంశాలపై అధికారులు సమర్పించిన నివేదికలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలుస్తోంది. గ్రామాల వారీగా ప్రభుత్వం సేకరించాలనుకుంటున్న భూములు ఇలా ఉన్నాయి:

**వైకుంఠపురం - 3,361 ఎకరాలు**
**పేదమద్దూరు - 1,145 ఎకరాలు**
**కర్లపూడి - 2,944 ఎకరాలు**
**హరిశ్చంద్రపురం -2,418 ఎకరాలు**
**వడ్డమాను -1,913 ఎకరాలు**
**పెదపరిమి - 6,513 ఎకరాలు**
**ఎంద్రాయి - 2,166 ఎకరాలు**

రైతుల వద్ద ఉన్న భూములు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల కలయికతో మొత్తం 20,494 ఎకరాలు రెండో విడతలో సేకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలోనే రెండో విడత ల్యాండ్‌పూలింగ్ నోటిఫికేషన్ వెలువడనుంది. 70,000 ఎకరాల రాజధానిభవిష్యత్తు రూపురేఖలు గతంలో మొదటి విడతలో ల్యాండ్‌పూలింగ్ ద్వారా రైతుల నుంచి ఇప్పటికే 34,000 ఎకరాలు సమీకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో దశ సేకరణతో పాటు, అదనంగా 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని సీఆర్డీఏకి అప్పగించే అవకాశం ఉంది. ఈ విధంగా, అమరావతి ప్రాజెక్టుకు మొత్తం 70,000 ఎకరాల విస్తీర్ణం సిద్ధమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికాబద్ధ రాజధాని నిర్మాణ ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. రైతుల పాత్రుప్రగతి దిశలో కీలకం అమరావతి రైతులతో జరిగిన తాజా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి రైతుల సహకారం మూల స్తంభమని, ఐక్యతతో ముందుకు రాకపోతే అమరావతి కేవలం మున్సిపాలిటీ స్థాయిలోనే మిగిలిపోతుందని హెచ్చరించారు. చిన్న విషయాలకైనా సోషల్ మీడియాలో వివాదాలు సృష్టించడం అభివృద్ధి సాధనను అడ్డుకుంటుందని అభిప్రాయపడ్డారు. జేఏసీల మధ్య ఐకమత్యం లోపిస్తే, అభివృద్ధి లక్ష్యాలు దెబ్బతింటాయని గుర్తు చేశారు. అందువల్ల అన్ని రైతులు ఒకే వేదికపై నిలబడి అమరావతి అభివృద్ధి కమిటీగా పనిచేయాలని సూచించారు.

**అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమా?**

రెండో దశ భూసేకరణ నిర్ణయం అమరావతి నిర్మాణానికి వేగం అందించే అవకాశం ఉంది. దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన విస్తృత స్థలం ప్రభుత్వం చేతుల్లోకి రావచ్చు. ఒకవైపు పెట్టుబడిదారులను ఆకర్షించే మార్గం సుగమమవుతుండగా, మరోవైపు రాజధాని రూపకల్పన స్పష్టతతో ముందుకు సాగే అవకాశం ఏర్పడింది. అమరావతి అభివృద్ధి సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, తాజా చర్యలు పునరుత్తేజం నింపుతున్నాయి. ప్రభుత్వ సంకల్పం, రైతుల సహకారం, ప్రజల మద్దతు ఈ మూడు సమన్వయమైతే, అమరావతి నిజంగా అంతర్జాతీయ నగరంగా రూపుదిద్దుకోవడం దూరంలో లేని లక్ష్యంగా మారవచ్చు.

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది

పిన్నెల్లి సోదరులపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. బడుగు, బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరులని ఆరోపించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కళ్లు నెత్తికెక్కేలా పేట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబమని విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి, తాలిబన్ల వలె ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని తీవ్రంగా విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంగా, అరాచకాలకు అడ్డాగా మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సహజ వనరులన్నింటినీ దోచుకున్నారని, మాఫియాను నడిపించారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా నిర్మూలించాలన్నట్టుగా బరితెగించారని మండిపడ్డారు. ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణ హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో గత ఐదేళ్లలో పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైందని, అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేశారని, సీఐపైనే హత్యాయత్నం చేసి బరితెగించారని అన్నారు. ఐదేళ్ల పాటు మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాలను తమ వ్యక్తిగత జాగీరుగా మార్చుకుని, బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూపరాక్షసులు ఈ రోజు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. వంద గొడ్లు తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లికి అతికినట్లుగా సరిపోతుందని ఆయన అన్నారు. "చేసిన పాపాలు ఊరికే పోతాయా. సుప్రీంకోర్టు నిన్న పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. ఇక వీళ్లకు జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గరలోనే ఉంది" అని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

## 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

### తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా
## రెండో విడత సేకరణ ఎందుకు

- మొదటి పేజీ తరువాయి
ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు.
రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

## ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ

- మొదటి పేజీ తరువాయి
అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది. పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు. ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది.
ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

## విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి
పొగలు అలుముకోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పొగ కారణంగా కొందరు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు. ప్రమాదాన్ని గమనించిన ఆసుపత్రి సిబ్బంది వెంటనే స్పందించి అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. అదే సమయంలో వార్డులో చికిత్స పొందుతున్న 45 మంది రోగులను హుటాహుటిన వేరొక బ్లాక్‌కు సురక్షితంగా తరలించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ ఈ విషయాన్ని ధృవీకరించారు.
ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ముప్పు తప్పిందని రోగులు, వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, కేజీహెచ్‌లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటంపై రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్..

- మొదటి పేజీ తరువాయి
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్లాట్ల కేటాయింపులో సమస్యలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్ల పునరుద్ధరణ వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశం అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాజధాని పరిధిలో 1286 ప్లాట్లకు వీధిపోటు సమస్యలు ఉన్నాయని, మరో 156 మంది రైతులు వాస్తుపరమైన కారణాలతో అసంతృప్తిగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిలిచిపోయిన హెల్త్ కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లంక భూముల సమస్యలను మిగతా భూముల నుంచి వేరు చేసి, కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు.
మంత్రి నారాయణ మాట్లాడుతూ.. జరీబు-నాన్ జరీబు, గ్రామకంఠం
భూముల సమస్యలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. వచ్చే కేబినెట్‌లోనే అసైన్డ్, లంక భూముల సమస్యలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్లు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతి రెండు వారాలకు ఒకసారి వారితో సమావేశమవుతామని త్రిసభ్య కమిటీ ప్రకటించింది.

### బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు: సిద్ధరామయ్య,
## ఇంకొంతకాలం వేచి చూస్తా: డీకే శివకుమార్

- మొదటి పేజీ తరువాయి
కానీ ఏ విషయంపై చర్చించలేదని ఆయన వ్యాఖ్యానించారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకు ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందని ఆయన వెల్లడించారు. బీజేపీ, జేడీఎస్ పార్టీలు తమపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే శివకుమార్ ఉమ్మడిగా ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైన ప్రధానంగా దృష్టి సారించిందని అన్నారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. అనంతరం డీకే శివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో
కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని అన్నారు. అధిష్ఠానం ఏం చెప్పినా మేమంతా అనుసరిస్తామని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. నాయకత్వం విషయంలోనూ అధిష్ఠానానిదే తుది నిర్ణయం అన్నారు. పార్టీ పెద్దలు తనను ఇంతకాలం వేచి ఉండమని చెప్పారని, అందుకే వేచి చూశానని, ఇంకొంతకాలం కూడా వేచి ఉండటానికి సిద్ధమేనని స్పష్టం చేశారు.

## హిందూపురంలో బ్రాహ్మణి పర్యటన..

- మొదటి పేజీ తరువాయి
మంత్రి నారా లోకేశ్ సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అన్నారు. ఆమె హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఉపకరణాలను అందజేశారు.
ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ, "హిందూపురం అంటే నందమూరిపురం. మా తాత నందమూరి తారకరామారావు, పెదనాన్న హరికృష్ణ, తండ్రి బాలకృష్ణ ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహించారు. దీన్ని బట్టి నందమూరి కుటుంబానికి ఈ నియోజకవర్గంతో ఎంత బలమైన బంధం ఉందో అర్థం చేసుకోవచ్చు" అని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధికి హెరిటేజ్ సంస్థ తన సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకుని, ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. పర్యటనలో భాగంగా చిలమత్తూరు జూనియర్ కళాశాల, లేపాక్షి మండలం కుర్లపల్లి, హిందూపురం మండలం పూలకుంటలోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె సందర్శించారు. లేపాక్షి నవోదయ పాఠశాలలో హెరిటేజ్ సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ గీజర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆమెకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కస్టమర్‌లా జ్యువెలర్స్ దుకాణంలోకి వచ్చి.. మూడు గోల్డ్ చైన్‌లు దొంగిలించాడు!



ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్ జిల్లాలో ఒక వ్యక్తి సూటు, బూటు వేసుకుని వచ్చి బంగారం దుకాణంలో కొనుగోలు పేరుతో బంగారు గొలుసులు దొంగతనం చేశాడు. ఈ ఘటన బదౌన్‌లోని ఒక బంగారం దుకాణంలో చోటుచేసుకుంది. ఖరీదైన దుస్తులతో బంగారం దుకాణంలోకి వచ్చి చోరీ చేసిన ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. నిన్న ఉదయం 11.30 గంటల సమయంలో సదర్ కొత్వాలి ప్రాంతంలోని హల్వాయి చౌక్‌లో ఉన్న జుగల్ కిషోర్ ప్రహ్లాది లాల్ జ్యువెలర్స్ దుకాణంలోకి ఒక వ్యక్తి ప్రవేశించాడు. నలుపురంగు జీన్స్, నలుపు రంగు కోటు, బూట్లు వేసుకున్న అతడు బంగారు గొలుసులు చూపించమని దుకాణంలోని యజమానిని అడిగాడు. యజమాని, సిబ్బంది పలు రకాల డిజైన్ బంగారు గొలుసులను అతడికి చూపించారు. అతను బంగారు గొలుసుల గురించి సిబ్బందిని అడుగుతున్న సమయంలోనే మరికొంతమంది ఆ దుకాణంలోకి వచ్చారు. దుకాణ యజమాని, సిబ్బంది దృష్టి ఇతరుల వైపు ఉండటాన్ని గమనించిన సదరు వ్యక్తి బాక్సులోని మూడు బంగారు గొలుసులను తీసుకుని, పక్కనే కూర్చున్న మహిళను తోసుకుని వేగంగా బయటకు పరుగు పెట్టాడు. అవాక్కైన యజమాని, సిబ్బంది అతనిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ దొరకలేదు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. జ్యువెలరీ దుకాణంలోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. బంగారు గొలుసులను దొంగిలించి పారిపోయిన నిందితుడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ సూర్యాపేట జిల్లాలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక ఎస్సై స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఆయన పదవీ కాలం మరో ఐదు నెలలు ఉండగానే ఎన్నికలు రావడంతో, స్వగ్రామంలో పోటీ చేయాలనే ఆకాంక్షతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.
కోదాడలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పులి వెంకటేశ్వర్లు తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. కోదాడ మండలం పరిధిలోని ఆయన స్వగ్రామం గుడిబండలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాజకీయ పదవుల కోసం ప్రభుత్వ ఉద్యోగులు తమ అవకాశాలను బట్టి రాజీనామాలు చేయడం సాధారణంగా చూస్తుంటాం. ఎంతోమంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు సైతం తమ పదవులకు రాజీనామా చేసి, తమకు నచ్చిన రాజకీయ పార్టీలలో చేరి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతున్నారు లేదా నామినేటెడ్ పదవులు పొందుతున్నారు. మరికొందరు ఉద్యోగ విరమణ అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు.

# కర్నూల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



**కర్నూలు పెన్ పవర్ నవంబర్ 29 :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవి జయనాగేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద స్థలాన్ని చేరుకుని ఘటనను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, అక్కడి పరిస్థితులను స్థానికులతో, అధికారులతో తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదం పై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణం మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. రెండు కార్లు ఢీకొన్న ఈ భయానక ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే డాక్టర్ బీవి జయనాగేశ్వర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

# పెన్ పవర్
## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా

# దిత్వా తుఫానుపై పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా చూడండి
- రైతుల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి
- రాయలసీమ,దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్






**విజయవాడ పెన్ పవర్,29 నవంబరు :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుఫాను ప్రస్తుతం శ్రీలంక తీరంలో కారైకల్ కు 220 కి.మీలు, పుదుచ్చేరికి 330 కి.మీ,చెన్నైకి 430కి.మీ దూరంలో కేంద్రీ కృతమై ఉంది.ఇది గంటకు 7కి.మీ వేగంతో కదులుతోంది. ఈ తుఫాను ఆదివారం తెల్లవారు జామునకు తీవ్రవాయుగుండంగా మారి తమిళనాడు, పుదుచ్చేరి,దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉంది.ఈదిత్వా తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.అదే విధంగా ప్రకారం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్య సాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దిత్వా తుఫాను నేపథ్యంలో శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య,శ్రీసత్య సాయి, నెల్లూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను కారణంగా వచ్చే మంగళ వారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రం లోనికి చేపల వేటకు వెళ్లకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అదే విధంగా ఆయా జిల్లాల పరిధిలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండే విధంగా విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజిఎస్ ద్వారా తుఫాను సమాచారాన్ని ఎస్ఎంఎస్ లు ద్వారా తెలియజేయాలని చెప్పారు.రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకుని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకునేలా రైతులను అప్రమత్తం చేయాల న్నారు. శిధిలావస్థలో ఉండే ఇళ్ళల్లోని

తరువాయి 4లో..


## శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు,గూడూరు నియోజకవర్గాల్లో

# దిత్వా తుఫాను ప్రభావం

- ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టండి
- ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం
- పశువుల కాపరులు పశువులు మెపడానికి మైదానాలకు వెళ్ళవద్దు
- తుఫాను ప్రభావం తగ్గే వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు
- తహశీల్దార్ కార్యాలయాల్లో 24×7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్




**తిరుపతి, పెన్ పవర్ నవంబర్ 29 :** దిత్వా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తా యని, సహాయక పునరావాస ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. దిత్వా తుఫాను ముందుస్తు సహాయక చర్యలపై జిల్లా ఎస్పిఎల్.సుబ్బారాయుడుతో కలసి ఆర్డిఓలు, సంబంధిత అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 న దిత్వా తుఫాను తీవ్ర వాయుగుండం గా మారి తమిళనాడు, దక్షిణ కోస్తా మధ్య తీరం దాటనుందని, ఈ కారణంగా నవంబర్ 30, డిసెంబర్ 1 వ వరకు తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు, గూడూరు నియోజకవర్గాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయన్నారు. సంబంధిత నియోజకవర్గాల పరిధిలోని ఆర్డిఓలు అప్రమత్తంగా ఉండా లని, అత్యవసర సేవలందించే అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు, సహాయక చర్యలు చేపట్టాల న్నారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రజలు ఎవరూ దాటకుండా పోలీస్ వారి సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి





ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించాలన్నారు. పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు పశువులు మెపడానికి మైదానాలకు వెళ్లకుండా సురక్షితంగా ఇంటి వద్దే ఉండాలని కోరారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదన్నారు. తుఫాను సమయంలో అత్యవసర సేవల కొరకు విద్యుత్, పంచాయతీ రాజ్, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాల న్నారు. తుఫాను సహాయక చర్యల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ 24×7 పని చేస్తుందన్నారు. జిల్లా సచివాలయంలో సైతం నవంబర్ 30 రాత్రి నుండే కంట్రోల్ రూమ్ పని చేయనుందని, సహాయక చర్యల కొరకు ప్రజలు సంప్రదించవచ్చన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జాతీయ రహదారుల కూడలిలో ధాబాలు మరియు రెస్టారెంట్లలో అన్ని చోట్ల సీసీ కెమెరాలు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి

గంజాయి మరియు మత్తుపదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్




**తిరుపతిపెన్ పవర్, నవంబర్ 29 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ మరియు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షీ, అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి, చెన్నై, నెల్లూరు నేషనల్ హైవే పిడి లు వెంకటేశ్వర్లు, రవీంద్ర రావు, కొండయ్య చౌదరిలు, జిల్లా రవాణాశాఖ కమిషనర్ మురళీమోహన్, ఆర్ అండ్ బి ఎస్ఇ రాజా నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపే వారి మీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్టుచెయ్యాలన్నారు. ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు. గత సమావేశంలో సూచించిన విషయాల పై కార్యాచరణ గురించి చర్చించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారి పై పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయముతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్ సైకిల్ వారికి చట్టాల గురించి విద్యార్థులకు తెలియ చేయాలి. స్కూల్ పిల్లల తల్లిదండ్రుల చేత సమావేశం నిర్వహించి రోడ్డు భద్రత పై తగు జాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యంకు తెలియజేయాలన్నారు. గంజాయి మరియు మత్తుపదార్థాల వాడకం వలన ఎదుర్కోవలసిన చట్టపరమైన శిక్షలు, మానసిక శారీరక ఇబ్బందుల పై కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వ విద్యాలయాల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖలు అందరు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన కోసం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన కూడలిలో అవగాహన ఫ్లెక్సీలను ప్రదర్శించాలన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా 42 బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందని, బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్ఫోర్స్మెంట్, నేషనల్ హైవే, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ల సమన్వయంతో ప్రమాదాల అరికట్టుటకు అవకాశం ఉందన్నారు. హైవే మొబైల్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తించాలన్నారు. జాతీయ రహదారుల కూడలిలో మరియు ధాబాలు మరియు రెస్టారెంట్లలో అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తిరుపతి–మదనపల్లి, రేణిగుంట–నాయుడు పేట హైవేలలో డంబుల్ స్టిక్స్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై స్పీడ్ లిమిట్ ఇండికేటర్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హై వే అధికారులకు సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అలా చేసిన వారి వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించే విధంగా వాహనాదారులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. కూడళ్ళ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదానికి గురిన వారికి అత్యవసర చికిత్స నిమిత్తం ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలు మత్తుపదార్థాలకు బానిస కాకుండా చూసుకోవలసిన భాధ్యత తల్లిదండ్రుల పై ఉంటుందన్నారు. సమావేశానంతరం గంజాయి నివారణ, అసాంఘిక కార్యక్రలాపాలు, మహిళల పై వేదింపుల పై ఈగల్ పోస్టర్‌లను కలెక్టర్, ఎస్పి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్లూరుపేట ఆర్డిఓలు రామ్ మోహన్, కిరణ్మయి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, డిఎస్పి లు, నేషనల్ హైవే అధికారులు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఎన్ హెచ్ ఏ అధికారి భరత్, డిఎంహెచ్ఓ మున్సిపల్ కమిషనర్లు, ఆర్టిసి ఆర్ఎం జగదీష్, పంచాయతీ రాజ్ అధికారులు, జిల్లా స్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు కార్పొరేషన్ ప్రజలకు

# అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

కార్పొరేషన్ పరిధిలో రూ161లక్షల విలువైన పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి టి.జి.భరత్




**కర్నూలు ,పెన్ పవర్ నవంబర్ 29 :** కర్నూలు కార్పొరేషన్ పరిధిలో రూ161లక్షల విలువైన పనులకు పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టిన సందర్భంగా కర్నూలు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం సాయం కాలం పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కర్నూలు కార్పొరేషన్ పరిధిలో వెంకటరమణ కాలనీ , ప్రేమనగర్ కాలనీ , దండిగేరి , పెద్ద పడకన, జోరాపురం ప్రాంతాలలో వివిధ అభివృద్ధి పనులకు పూజలు నిర్వహించి 161 లక్షల రూపాయల పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.


18వ వార్డు జోరాపురం కేసీ కెనాల్ ప్రక్కన గల క్రైస్తవుల సమాధుల స్థలంలో కేటాయించబడిన 18 లక్షల రూపాయల ఖర్చుతో స్మశానము నందు కావలసిన సౌకర్యాలకు ఖర్చు చేయు కార్యక్రమానికి చెందిన శిలాఫలకాన్ని మంత్రి టి.జి.భరత్ ఆవిష్కరించి ప్రారంభించారు. పెద్ద పడకన కమ్యూనిటీ హాల్ వెనుక భాగమున కేటాయించబడిన 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు వేయుటకు పెద్ద పడకన 8 వార్డ్ ప్రాంతం కు చెందిన శిలాఫలకమును వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గీతా మందిరము దగ్గర పూజా కార్యక్రమం నిర్వహించి ఆవిష్కరించారు. దండిగేరి నుండి పెద్ద పడకన ప్రాంతానికి కేటాయించబడిన 22 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు వేయుటకు గాను శిలాఫలకాన్ని మంత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ గీతా మందిరం దగ్గర పూజా కార్యక్రమం నిర్వహించి ఆవిష్కరించారు. 45 వ వార్డు కు చెందిన వెంకటరమణ కాలనీ మరియు ప్రేమ్ నగర్ కాలనీ లలో సిసి రోడ్లు మరియు కాలువలు నిర్మించడానికి కేటాయించబడిన 49 లక్షల రూపాయల ఖర్చు కాగల నిర్మాణాల కు తలపెట్టిన శిలాఫలకాన్ని ప్రేమ్ నగర్ రెండవ పార్కు నందు పూజా కార్యక్రమం నిర్వహించి మంత్రి టి.జి. భరత్ ఆవిష్కరించారు. ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , అడిషనల్ కమిషనర్ సతీష్ రెడ్డి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేష సాయి , డి ఈ మనోహర్ రెడ్డి , కార్పొరేటర్ పరమేష్ యాదవ్, మాణిక్యమ్మ, కార్పొరేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## డోన్-ప్యాపిలి మండలాల్లో

# నీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, పెన్ పవర్ నవంబర్ 29 :** డోన్ నియోజకవర్గంలో సాగు నీరు, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డితో కలిసి హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా నీటితో నింపబడిన డోన్, ప్యాపిలి మండలాల్లోని అబ్బిరెడ్డిపల్లి, వెంగలాంపల్లి, పిఆర్ పల్లి, గుడిపాడు, చంద్రపల్లి హుసేనాపురం గ్రామాలకు సంబంధించిన చెరువులు, ట్యాంకులను విస్తృతంగా పరిశీలించారు. డోన్ మండలంలోని వెంకటాపురం తుమ్మల చెరువు వద్ద ప్రత్యేక జలహారతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యేతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటిస్తూ వారి సాగు అవసరాలు, నీటి అందుబాటు, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. రైతుల అభ్యర్థనలకు అనుగుణంగా త్వరితగతిన చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులుండగా, అందులో నంద్యాల జిల్లాకు చెందిన 35 చెరువుల్లో 7 చెరువులకు హంద్రీ–నీవా సుజల స్రవంతి ద్వారా నీరు అందకపోవడంతో

తరువాయి 4లో..

# అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు : మంత్రి టీజీ భరత్




**కర్నూలు పెన్ పవర్ నవంబర్ 29 :** నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, టెండర్ల ద్వారా పనులు పొందినప్పటికీ ప్రారంభించని గుత్తేదారులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ అధికారులకు ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల్లో పిపిపి ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలు, కార్పొరేషన్‌కి ఆదాయం వచ్చేలా రూపకల్పన చేసిన ప్రతిపాదనలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు వివరించారు.

తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉన్నప్పటికీ జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అలసత్వం వహిస్తున్న గుత్తేదారుల పై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత తగదని హితవు పలికారు. ఇతర శాఖలతో సమన్వయం పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, కల్లూరు దర్వాజ వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంపునకు కృషి చేయాలని, ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, నగర అభివృద్ధి విషయంలో ఏ అవకాశాన్నీ వదలకుండా ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను ఆకర్షణీయంగా, అధునాతన సాంకేతిక అంశాలతో ఆహ్లాదకర వాతావరణంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల అభివృద్ధికి ఐకానిక్ టవర్, భవన సముదాయాల ఏర్పాటు వంటి అంశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ సీపీ బి.వెంకటరమణ, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏపీయస్‌పిడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 5వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహణ

### – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 29 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 5 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందని, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు విద్యార్థులు, తల్లితండ్రులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్) 3.0 అంశంపై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 డిసెంబర్ 5 వ తేదీన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు అన్నీ కలిపి మొత్తం 1468 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరగబోతుందన్నారు.... ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను, తల్లి తండ్రులను , పూర్వ విద్యార్థులను, సామాజిక కార్యకర్తలకు, దాతలను ఆహ్వానిస్తున్నామన్నారు... ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు... ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే వేదిక ఈ కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, వారి మానసిక వికాసం ఎలా ఉంది, ఎక్కడ బలహీనంగా ఉన్నారు, స్పోర్ట్స్ లో ఎలా ఉన్నారు, ఏ విషయాలలో బాగా సపోర్ట్ చేస్తే పైకి వచ్చే అవకాశం ఉంటుందనే విషయాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియ చేయడంతో పాటు విద్యార్థులకు సంబంధించిన విషయాలను తల్లితండ్రుల నుండి తెలుసుకుని పరస్పరం విద్యాభివృద్ధి కి కృషి చేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రవర్తనపై చర్చ జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందచేసి విద్యార్థుల హాజరు, మార్కుకు, ఆరోగ్య వివరాలను అందచేయడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయని, కిట్ కు, సైన్స్ ప్రాజెక్టుల వంటి ఎగ్జిబిషన్ ల ప్రదర్శనలు ఉంటాయన్నారు.. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 13 రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 5 వ తేదిన ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా అమ్మాయిలు సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేసుకోవాలనే అంశం మీద అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డ్రాప్ ఔట్ శాతం ఎక్కువగా ఉందని, వాటిని తగ్గించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి డ్రాప్ ఔట్ శాతం తగ్గించాలని సూచించమన్నారు. అదే విధంగా బాల్య వివాహాలు చేస్తే ఎటువంటి సమస్యలు తలెత్తుతాయి అనే విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామన్నారు. ముఖ్యంగా 7, 8, 9 వ తరగతి విద్యార్థులకు బాల్య వివాహాల పై, సెల్ఫ్ డిఫెన్స్, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ల మీద పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని హెడ్ మాస్టర్ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. డ్రాప్ ఔట్ తగ్గడంతో పాటు 10 వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. డిసెంబర్ 5వ తేదీ నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తి అవగానే 10 వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా 100 రోజుల ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సాయంత్రం సమయంలో స్నాక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. అంతకు ముందు కలెక్టర్ ఎమ్ఈఓ, హెడ్ మాస్టర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు.


## దేశ పౌరులకు సాధికారత కల్పించడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 ముఖ్య ఉద్దేశం : డిఆర్ఓ కే మోహన్ కుమార్




**చిత్తూరు పెన్ పవర్, నవంబర్ 29 :** దేశ పౌరులకు సాధికారత కల్పిం చడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 ముఖ్య ఉద్దేశం అని డిఆర్ఓ కే మోహన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005 అనే అంశంపై జిల్లా అధికారు లతో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్ఓ పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ దేశ ప్రజలకు వివిధ ప్రభుత్వ సంస్థల యంత్రాంగాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుని హక్కు సమాచార హక్కు చట్టం కల్పించడం జరిగిందని తెలిపారు.




## అవసరాలా?....కోరికలా?







"అవసరాల కోసం ప్రయత్నం ఆపకూడదు!"

కడప పెన్ పవర్ నవంబర్ 29 : భావం: మన జీవితంలో మనుగడకు, కనీస సంతోషానికి, గౌరవానికి తప్పనిసరిగా ఉండవలసిన వాటిని (ఆహారం, వస్త్రం, వసతి, విద్య, ఆరోగ్యం, కుటుంబ భద్రత వంటివి) సాధించడానికి చేసే కృషిని ఎప్పుడూ ఆపకూడదు. ఇవి మన ధర్మం మరియు బాధ్యత.

"కోరికల కోసం గుర్రాలు కాగూడదు!!"

భావం: అనవసరమైన, తాత్కాలికమైన, అంతులేని కోరికలు (విలాసవంతమైన వస్తువులు, అనవసరమైన పోలికలు, స్టేటస్ కోసం ఆరాటం వంటివి) తీర్చుకోవడానికి మన జీవితాన్ని పూర్తిగా పణంగా పెట్టకూడదు. అంటే, కోరికలనే బండికి కట్టిన గుర్రంలాగా, విశ్రాంతి లేకుండా పరుగులు తీస్తూ మనసును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోకూడదు.

సారాంశం: మన జీవితం కేవలం అవసరాలను తీర్చుకోవడానికి కృషి చేయాలి, కానీ కోరికలను వెంటాడటంలో పోగొట్టుకోకూడదు.

దీని కోసం మనిషి ఏం చెయ్యాలి?

మానవుడు తన జీవితంలో శాంతి, సంతృప్తి పొందడానికి ఈ క్రింది పద్ధతులను పాటించాలి:

1. అవగాహన పెంచుకోవాలి:

అవసరం (%చీవవం%), కోరిక (%ఔఏఱఙ%), విలాసం (%ూబఞబతీఎ%) మధ్య తేడాను స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఏది లేకపోతే జీవించలేమో అది అవసరం. ఏది ఉన్నా లేకపోయినా జీవించగలమో అది కోరిక.

2. లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి:

జీవితంలో డబ్బు, వస్తువుల సంపాదన మాత్రమే లక్ష్యం కాకుండా, ఆత్మ సంతృప్తి, మానసిక ఆరోగ్యం, కుటుంబ బంధాలు వంటి వాటిని ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకోవాలి.

3. స్వీయ నియంత్రణ పాటించాలి:

ఆశలను, దురాశలను అదుపులో ఉంచుకోవాలి. ఇతరులతో పోల్చుకునే మనస్తత్వాన్ని (%జశీఎజూఘతీఱంశీఅ%) తగ్గించుకోవాలి.

మన నిత్య జీవన విధానం ఎలా మార్చుకోవాలి?

నిత్య జీవితంలో ఈ మార్పులు తీసుకురావడం ద్వారా ఆచరణాత్మకంగా ఉండవచ్చు:

1. బడ్జెట్ (ఆదాయ-వ్యయ ప్రణాళిక) పాటించడం:

ఆదాయంలో ముందుగా అవసరాల కోసం, తరువాత పొదుపు కోసం కొంత మొత్తం కేటాయించాలి. మిగిలిన మొత్తంలో మాత్రమే కోరికలను తీర్చుకోవడానికి ప్రయత్నించాలి.

2. తక్కువ వస్తువులు-ఎక్కువ అనుభవం సిద్ధాంతం:

వస్తువులను పోగేయడం కంటే, మంచి అనుభవాలను (ప్రయాణాలు, పుస్తకాలు చదవడం, కుటుంబంతో సమయం గడపడం) సంపాదించడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

3. కృతజ్ఞతా భావం పెంచుకోవడం:

లి మనకు ఉన్న వాటిని గుర్తించి, వాటి పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి. అప్పుడు మనకు లేని వాటిపై దృష్టి తగ్గుతుంది.

లి 4. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం:

లి డబ్బు సంపాదించాలనే కోరికలో పడి, ఆరోగ్యాన్ని, నిద్రను నిర్లక్ష్యం చేయకూడదు. ఆరోగ్యం అనేది అతిపెద్ద అవసరం.

ఆచరణాత్మకంగా ఉండడానికి సూచనలు:

మీరు నిజ జీవితంలో పాటించగలిగే కొన్ని ముఖ్య సూచనలు:

ఎ సూచన ఎ వివరణ ఎ

ఎ "30 రోజుల నిరీక్షణ" ఎ మీకు ఏదైనా కొత్త కోరిక (ఉదా: ఖరీదైన ఫోన్) కలిగినప్పుడు, దానిని 30 రోజుల పాటు వాయిదా వేయండి. ఆ 30 రోజుల తర్వాత కూడా ఆ కోరిక అలాగే ఉంటేనే దాని గురించి ఆలోచించండి. చాలా కోరికలు అప్పటికప్పుడే చల్లారిపోతాయి.

ఒకటి లోపల -%ఒకటి బయట ఎ కొత్త వస్తువు (కోరిక) కొనుగోలు చేసినప్పుడు, అదే రకానికి చెందిన పాత వస్తువును దానం చేయడం లేదా పక్కన పెట్టడం చేయండి. ఇది వస్తువులు పేరుకుపోకుండా నిరోధిస్తుంది.

సోషల్ మీడియా విరామం ఎ ఇతరుల విలాసాలను చూసి మీలో కోరికలు పెరగకుండా ఉండటానికి, తరచూ సోషల్ మీడియాకు దూరంగా ఉండండి.

ఎ విలువ ఆధారిత కొనుగోలు ఎ ఒక వస్తువు ధర ఎంత అనే దానికంటే, అది మీ జీవితానికి ఎంత విలువను జోడిస్తుంది అని ఆలోచించి కొనుగోలు చేయండి.

ఈ సూచనలు మీకు జీవితంలో అవసరాలపై దృష్టి పెట్టడానికి, కోరికల వెంట పరుగులు తీయకుండా ఆనందంగా ఉండటానికి సహాయపడతాయి.

## ఎస్సీ, ఎస్టీ బాధితులకు అన్ని విధాల న్యాయం చేస్తాం : కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ నవంబరు 29 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన బాధితులకు జిల్లా యంత్రాంగం సహకారం అందించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, వెంకటేష్ నాయక్, మురళి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ-ఎస్టీ కేసుల విషయంలో బాధితుల పట్ల అధికార యంత్రాంగం తక్షణ స్పందనతో ముందుకు రావాలని సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, మందులు అందకపోతున్నాయన్న సభ్యుల ఆందోళనపై స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం నుంచి 600 రకాల మందులు నిరంతరాయంగా సరఫరా అవుతున్నందున మందుల కొరతను తక్షణమే నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత ప్రభుత్వం ఆమోదం తెలిపిన 125 విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను మార్చ్ 31లోపు పూర్తి స్థాయిలో ప్రారంభించే దిశగా పనులు జరుగుతున్నాయని వివరించారు.

గర్భిణీ స్త్రీల డెలివరీల విషయంలో అధిక శాతం సిజేరియన్ చేస్తున్న మూడు ప్రైవేటు ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 54 శాతం వరకు సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2025 వరకు 343 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదై, 570 మంది బాధితులకు రూ. 7.84 కోట్లు పరిహారం అందించామని చెప్పారు. అలాగే సెప్టెంబరు 2025 నుంచి నవంబరు 2025 వరకు 22 ఎఫ్ఐఆర్లు నమోదై, 69 మంది బాధితులకు రూ. 90.12 లక్షలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ వివరించారు.

సఫాయి కర్మచారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మహానంది దేవస్థానంలో ఔట్సోర్సింగ్ స్కావెంజర్లకు వేతనాలు ఇవ్వడం లేదన్న సభ్యురాలు చెన్నమ్మ అభ్యర్థనపై కలెక్టర్ స్పందిస్తూతాను స్వయంగా మహానంది దేవస్థానాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సఫాయి కర్మచారులకు బ్లౌజులు, మాస్కులు, సబ్బులు, ఆయిల్, చెప్పులు తదితర అవసరమైన రక్షణ సామగ్రిని అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎఫ్ఐఆర్ నమోదు విషయంపై బాధితులు స్వయంగా ముందుకు రాకపోవడం ఒక కారణమని, పోలీసులకు తెలిసిన కేసులన్నింటినీ క్షేత్రస్థాయిలో విచారణ చేసి న్యాయం జరిగేలా చూసుకుంటామని ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు.


## దిత్వా తుఫాన్ నేపథ్యంలో అధికారుల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్ నవంబర్ 29 :** నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీలలో జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు, గాలులు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తుఫాన్ పై ఓ ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 30, డిసెంబర్ ఒకటో తేదీన జిల్లాలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించడం జరిగిందని తెలిపారు. తుపాన్ కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామాల్లో పోలీసులు, రెవెన్యూ, కలిసి విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అలాగే, జలపాతాలు, వాగులు, కాలువలు, ప్రమాదకర పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. విద్యుత్ శాఖ అవసరమైన స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు, జనరేటర్లను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలని సూచించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుపాన్ సమయంలో వైద్య శాఖ అత్యవసర వైద్య సిబ్బంది. అంబులెన్సు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని, పశువుల కోసం కూడా తగిన వైద్య సాయం అందుబాటులో ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితులు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జిల్లా కంట్రోల్ రూమ్కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకి 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైనవీదురు గాలులు వీస్తాయని తెలిపారు

## మీ హృదయంలోకి లోతుగా వెళ్లి చూడండి, ఈ ప్రపంచంలో నిజంగా చెడ్డ వ్యక్తులు ఎవరైనా ఉన్నారా?





**కడప పెన్ పవర్ నవంబర్ 29 :**

సాధువు యొక్క దుప్పటి

ఒకరోజు రాత్రి ఒక సాధువు గుడిసెలోకి దొంగలు చొరబడ్డారు. అక్కడ సాధువు కప్పుకునే ఒక దుప్పటి తప్ప ఆ ఇంట్లో ఏమీ లేదు. అది ఒక చల్లని రాత్రి. సాధువు తన ఇంట్లోకి దొంగలు చొరబడ్డారని, వారు దొంగిలించడానికి తనవద్ద ఏమీ లేదని ఏడుపు ప్రారంభించాడు ... ఇది అతనికి చాలా బాధాకరమైన పరిస్థితి.

అతని ఏడుపు విన్న దొంగలు "సోదరా, ఎందుకు ఏడుస్తున్నావు?" అని అడిగారు.

దానికి సాధువు బదులిస్తూ, "మీరు నా జీవితంలో మొదటిసారి వచ్చారు – నాకు ఈ మంచి అవకాశం ఇచ్చారు!ఎవరైనా దొంగలించడానికి పేద సాధువుల వద్దకు వెళ్లరు, చక్రవర్తుల వద్దకు వెళతారు. కానీ మీరు దొంగతనం చేయడానికి నా వద్దకు వచ్చారు, నన్ను చక్రవర్తిని చేశారు. ఎంతటి అదృష్టం! ఇది తలుచుకుని నా కళ్ళు చెమ్మగిల్లాయి, నా ఏడుపును నియంత్రించుకోలేకపోయాను, ఎందుకంటే నా ఇంట్లో ఏమీ లేదు. మీరు నాకు రెండు రోజుల ముందే తెలియజేసి ఉంటే, నేను ఏదో ఏర్పాటు చేసి ఉండేవాడిని. నాకు రెండు మూడు రోజులు సమయం దొరికితే అప్పు చేసుండేవాడిని, ఎవరినైనా సాయం అడిగివుండేవాడిని, ఎక్కడో ఏదో ఒకటి వసూలు చేసేవాడిని. కానీ ప్రస్తుతం నా దగ్గర ఈ దుప్పటి మాత్రమే ఉంది, దీన్ని మీతో తీసుకెళ్లండి. దయచేసి వద్దు అని చెప్పకండి. మీరు నిరాకరిస్తే, నా హృదయం తీవ్రంగా గాయపడుతుంది, అని అన్నాడు. దొంగలు భయపడిపోయారు, వారికి ఏమీ అర్థం కాలేదు. ఇలాంటి వ్యక్తిని వారు ఎప్పుడూ కలవలేదు. వారు తమ జీవితమంతా దొంగతనాలు చేస్తూ ఉన్నారు, కానీ ఇలాంటి వ్యక్తిని మొదటిసారి చూశారు. మొట్టమొదటి సారి వారి కళ్లలో అవమానం కనిపించింది, మొదటిసారి కాదన్నవారి ఎదుట సిగ్గుతో తలవంచారు. తీసుకోవడం కష్టమే అనిపించినా, 'వద్దు', అని అతనిని బాధించటం ఇష్టంలేక దుప్పటి తీసుకున్నారు! దుప్పటి తీసేసరికి ..... ఆ సాధువుకి వేసుకోవడానికి ఇంకేమీ లేదని స్పష్టంగా తేలిపోయింది. దుప్పటి ఒక్కటే అతని కవచం – అదే అతని బట్టలు, అదే అతని పరుపు. ఆ పరిస్థితిలో చిక్కుకున్నందుకు దొంగలకి చాలా వింతగా అనిపించింది, వెంటనే వారు గుడిసెలో నుండి బయటకు వచ్చేసారు. వాళ్ళు వెళ్ళేటప్పుడు సాధువు గట్టిగా," కనీసం నాకు కృతజ్ఞతలు చెప్పి, తలుపులు మూసి వెళ్ళండి" అని అరిచాడు. "ఇదేమి విచిత్రమైన వ్యక్తి," అని దొంగలు అనుకున్నారు.

సాధువు అంత అధికారంతో చెప్పేసరికి, వారు అతనికి కృతజ్ఞతలు తెలిపి, తలుపు మూసి, వెంటనే పారిపోయారు. సాధువు కిటికీ దగ్గర నిలబడి దొంగలు వెళ్లిపోవడం చూసాడు. కొన్ని రోజుల తర్వాత ఆ దొంగలు పట్టుబడ్డారు. న్యాయస్థానంలో విచారణ జరిగింది, సాధువు దుప్పటి కూడా పట్టుబడింది. సాధువు అందరికీ పరిచయం ఉండడం వలన, అతని దుప్పటి కూడా అందరికీ తెలుసు. ఆ దుప్పటి చాలా ప్రఖ్యాతి చెందింది. అది సాధువు దుప్పటి అని న్యాయాధిపతి వెంటనే గుర్తించాడు. " మీరు ఆ సాధువు వద్ద నుండి కూడా దొంగిలించారా?" అని దొంగలను గదమాయించాడు.

సాధువును పిలిపించారు. న్యాయాధికారి, "ఇది అతని దుప్పటి అని, మీరు దానిని దొంగిలించారని ఆ సాధువు మాకు చెప్పినట్లయితే, మాకు వేరే రుజువు అవసరం లేదు, ఈ సాధువు ఇచ్చే వ్యాలం వెయ్యి మంది ఇచ్చినదాని కంటే గొప్పది. అప్పుడు నేను మీకు అత్యంత కఠినమైన శిక్ష విధిస్తాను", అన్నాడు. దొంగలు భయాందోళనలతో వణికిపోయారు. సాధువు న్యాయస్థానికి వచ్చినప్పుడు, అతను అధికారితో ఇలా అన్నాడు, "ఈ వ్యక్తులు దొంగలు కాదు, వారు చాలా మంచి వ్యక్తులు, నేను వారికి దుప్పటి ఇచ్చాను, వారు నాకు కృతజ్ఞతలు తెలిపారు, వారు తిరిగి నాకు ధన్యవాదాలు చెప్పినప్పుడు, దొంగిలించడం అన్న ప్రశ్న లేదు కదా ... నేను వారికి దుప్పటి ఇచ్చాను, వారు నాకు కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాదు, వారు చాలా మంచి వ్యక్తులు, వెళ్ళేటప్పుడు, వారు తలుపులు కూడా మూసి వెళ్లారు."వారిని వేధించవద్దు, వారు చాలా ప్రియమైన వ్యక్తులు, మంచి వ్యక్తులు, బాగా అర్థం చేసుకునే వ్యక్తులు." అప్పుడు న్యాయాధికారి దొంగలను విడిచిపెట్టాడు, దొంగలు సాధువు పాదాలపై పడి, "దయచేసి మాకు దీక్ష ఇవ్వండి" అన్నారు. దొంగలు సాధకులు అయ్యారు. తరువాత సాధువు కడుపుబ్బ నవ్వాడు. అతను ఇలా అన్నాడు, " మీరు సాధుత్వం పొందడం కోసమే ఈ దుప్పటి మీకు సమర్పించబడింది. మీరు దాని నుండి తప్పించుకోలేరు. నా ప్రార్థనలన్నీ ఈ దుప్పటిలో అల్లిబడి ఉన్నాయి." "జీనీ-జీనీ బీనీ రే చదరియా" (ఈ దుప్పటి చాలా సూక్ష్మంగా నేయబడింది) ఇది దైవప్రార్థనలతో అల్లబడింది. నేను దీనిని ధరించి ధ్యానం చేసేవాడిని. ఇది సమాధి / ధ్యానం అనే వర్ణంతో, దివ్యత్వపు సువాసనతో రంగరించబడింది. దీని నుండి మీరు తప్పించుకోలేకపోయారు. ఈ దుప్పటి మిమ్మల్ని ఇక్కడకి రప్పిస్తుందని నాకు తెలుసు. ఆ రోజు దొంగలుగా వచ్చారు, ఈ రోజు శిష్యులుగా మారారు. ఈ ప్రపంచంలో చెడ్డ వ్యక్తి అనేవాడు ఉండడు అన్నది నా విశ్వాసం." ప్రేమ మనలో మార్పులను తీసుకువస్తుంది, మనం ఇంకా మంచిగా తయారయ్యే మార్పులు. మన హృదయంలో ఎల్లప్పుడూ ప్రేమపూర్వక వాతావరణాన్ని నిలుపుకుంటే, అది మనల్ని మంచి మనుషులుగా తయారుచేస్తుంది.

**దాజీ**


**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**


## మత్తు పదార్థాల నియంత్రణకు గట్టి చర్యలు


### – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ నవంబరు 29 :** జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుంటూ, వాటి నివారణకు కఠిన చర్యలు చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్సీ/ఎస్టీ కోర్టు-కర్నూలు) వై. శ్రీహరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు, మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ... మత్తు పదార్థాల అరికట్టడంలో మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని, విద్యాసంస్థల స్థాయిలోనే నివారణ చర్యలు బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి నేరుగా సమాచారం సేకరించేందుకు ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ నెంబరు (9552300009) వంటి పద్ధతులను అమలు చేస్తుందనీ, ఈ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చిన సమాచారం మేరకే జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వబడుతోందన్నారు. మత్తు పదార్థాల విక్రయం, వాడకం, రవాణాపై ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యవేక్షణను మరింత బలపరచాలని పోలీసు, ఎక్సైజ్ అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల స్థాయిలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణలో మూలాలను గుర్తించి అరికట్టడం అత్యంత కీలకమైందని, దీనివల్ల పెద్ద సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.






# వైసీపీ హాయాంలో రోడ్లపై గుంతలు.. రైతాంగానికి చింతలు : ప్రత్తిపాటి

**గత పాలకులు ఐదేళ్లలో బాగుచేయలేని రోడ్లను .. కూటమిప్రభుత్వం ఏడాదిలో సరిచేసింది**

**యడ్లపాడు మండలం లింగారావుపాలెం, చెంగిజ్ ఖాన్ పేటలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి.**

**లింగారావుపాలెం %-% బోయపాలెం మధ్య రూ.2.40కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.**




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 29 : యడ్లపాడు : ఐదేళ్లలో కనీసం ఎక్కడా రోడ్లపై చిన్న గుంత పూడ్చనివారు, ఒక్క రైతు కుటుంబానికి అండగా నిలిచి ఒక్క ఎకరా దిగుబడి పెంచలేని వారు పనిచేస్తున్న ప్రజాప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో ముక్కూ, ముఖం తెలయని వారి నమ్మి మోసపోయిన గ్రామ ప్రజలు ఇప్పటికైనా తమ భవిష్యత్ తో పాటు, గ్రామాలు, రాష్ట్రాభివృద్ధిపై ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. గత పాలకులు తమ స్వార్థం చూసుకొని రోడ్లపై గుంతలు... రైతులకు చింతల్ని (కష్టాలు) కానుకగా అందించారన్నారు. యడ్లపాడు మండలం లింగారావుపాలెం, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. తొలుత లింగారావుపాలెం నుంచి బోయపాలెం వరకు రూ. 2.40 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి, వారితో మాట్లాడి సాగు విధానాల్లో అనుసరించడానికి చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే లింగారావు పాలెం కేంద్రంగా చుట్టుపక్కలున్న అన్ని ప్రధాన గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేపట్టిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని ప్రత్తిపాటి చెప్పారు. బోయపాలెం %-% లింగారావుపాలెం, యడ్లపాడు- లింగారావుపాలం, ఫిరంగిపురం-లింగారావుపాలెం రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, త్వరలోనే నాదెండ్ల %-% లింగారావుపాలెం రోడ్డు కూడా పూర్తవుతుందన్నారు. జగన్ చేసిన అప్పులు తీర్చడంతో పాటు ప్రజల ఆదాయం పెంచి, సంక్షేమ..అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు. కొండవీడు అభివృద్ధితో .. వ్యాపార, వ్యవసాయ రంగాలపై ఆధారపడిన వారి ఆధాయం పెరుగుతుంది.ప్రముఖ పర్యాటక ప్రదేశమైన కొండవీడు కోటను జాతీయస్థాయిలో అభివృద్ధి చేస్తామని, కొండవీడును టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేసి, ఈ ప్రాంత ప్రజలు గర్వించేలా మారుస్తామని ప్రత్తిపాటి తెలిపారు. చారిత్రక ప్రాధాన్యమున్న కొండవీడు కోట అభివృద్ధితో, వ్యాపారం..వ్యవసాయంపై ఆధారపడి బతికే కుటుంబాలకు ఆదాయం పెరుగుతుందన్నారు. జాతీయ రహదారికి కొండవీడును అనుసంధానించే పనుల్ని ఎట్టిపరిస్థితుల్లో మార్చినాటికి ప్రారంభమయ్యేలా చూస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. మూడు చెరువులు కొండపై ఉండటం కొండవీడు పర్యాటకాభివృద్ధికి ఎంతగానో దోహదపడు తుందన్నారు.

**వైసీపీ హాయాంలో రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లు కూడా ఇవ్వలేదు..**

నూతన సాగు విధానాలు అవలంబించే దిశగా రైతాంగాన్ని సన్నద్ధం చేసేందుకే ముఖ్యమంత్రి పంచసూత్రాలు ప్రవేశ పెట్టారన్న ప్రత్తిపాటి.. గత ప్రభుత్వంలో రైతులకు జరిగిన అన్యాయం, మోసం మాటల్లో చెప్పేది కాదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు టార్పాలిన్లు, తైవాన్ స్ప్రేయర్లు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. రైతులు లాభదాయకమైన పంటల సాగుపై మొగ్గుచూపాల్సిన సమయం వచ్చిందని, కేంద్ర ..రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీసీఐ కొనుగోళ్లలో పత్తి రైతులు తెలియచేసిన సమస్యల్ని ఇప్పటికే ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనన్న ప్రత్తిపాటి, ఒకటో తేదీ నుంచి నిబంధనలు సరళతరం అవుతాయన్నారు. అర్హులకు అన్యాయం చేసి, అనర్హులకు పింఛన్లు ఇవ్వడంలో కూడా వైసీపీ ప్రభుత్వం పోటీ పడుతుందన్నారు. పుట్టినప్పటి నుంచి మరుగుజ్జుగా ఉన్న రాకేశ్ అనే యువకుడికి పింఛన్ మంజూరయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు.

**మన ఐక్యతే మన బలం.. పట్టుదలకు పోకుండా ప్రజలకోసం పనిచేయండి**

కూటమిపార్టీల ఐక్యత రాష్ట్రానికి, మనకు ఎంతో బలమని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆలోచనలు, అభిప్రాయాలు గౌరవిస్తూ ప్రజలకోసం సమిష్టిగా పనిచేద్దామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఐదేళ్లు ఎంత నరకం చూశామో అందరికీ తెలుసు నన్న ప్రత్తిపాటి.. కూటమిపార్టీల మధ్య కలహాలు, కంటగింపులకోసం వైసీపీ నాయకులు గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి.. మూడుపార్టీల శ్రేణులు పట్టుదలకు పోకుండా ఐక్యంగా ప్రజలకోసం పనిచేయాలని ప్రత్తిపాటి హితవుపలికారుకార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు పోపూరి వెంకయ్య, క్లస్టర్ ఇంచార్జి మద్దూరి శ్రీనివాస రెడ్డి, యూనిట్ ఇంచార్జి తోకల రాజేష్, గ్రామ అధ్యక్షులు సుధీర్, మండల రైతు అధ్యక్షులు లక్ష్మయ్య, ఎంపీటీసీ రాఘవయ్య, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, భాస్కర్, మాణిక్యారావు, కూటమి నాయకులు,అగ్రికల్చర్ అధికారులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నా



# దిక్కుతోచని స్థితిలో గ్రానైట్ పాలిషింగ్ పరిశ్రమలు

**-రాయల్టీ వసూలు కాంట్రాక్టు సంస్థ నిబంధనలతో అదనపు భారంల-ఆర్థికంగా చితికి పోతున్నామని పారిశ్రామికవేత్తల ఆవేదన**
**- వేమవరం నాలుగు రోడ్ల కూడలిలో యాజమాన్యాల నిరసన - న్యాయం చేయాలంటూ యజమానులు ఆందోళన**

పెన్ పవర్ , నవంబర్ 29, అద్దంకి :గ్రానైట్ ఫ్యాక్టరీల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వైసీపీ పాలనలో విద్యుత్ రాయితీలు లేక నానా కష్టాలు పడి పరిశ్రమలను నడిపించారు. కూటమి ప్రభుత్వంలో కొంత ఊరట లభించిందనుకుంటే తాజాగా తీసుకున్న నిర్ణయం వలన పరిశ్రమ యజమానులకు శరఘతమైంది . పరిశ్రమలు మూసివేసే పరిస్థితి వచ్చిందని యాజమాన్యం నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా దాదాపు 90 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి పని కరువైపోయిందని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్లాబ్ విధానంలో 30 శాతం రాయల్టీ చెల్లించాలి అని ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో చెల్లిస్తున్న 27 వేల రూపాయలకు మరో 8 వేల రూపాయల అదనంగా చెల్లించాల్సి వచ్చింది . ఇదే సమయంలో మరో పిడుగు వీరు నెత్తిన పడింది. ఏ ఎన్ ఆర్ అనే ప్రైవేటు ఏజెన్సీ రాయల్టీ వసూలు కాంట్రాక్టు దక్కించుకుంది. ఏఎంఆర్ సంస్థ వేస్తున్న అదనపు భారాలతో ఆర్థికంగా చితికి పోతున్నామని గ్రానైట్



ఫ్యాక్టరీ యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏఎంఆర్ సంస్థ వసూలు కోసం అడుగడుగునా చెక్ పోస్టు పెట్టింది. పాలిషింగ్ యూనిట్ కు వచ్చే ముడి రాయిలే కాకుండా పరిశ్రమల నుంచి బయటకు వెళ్లే కంకరకు కూడా రాయల్టీ వసూలు చేస్తుంది. అదనపు బారాలతో పరిశ్రమలు నడిపించలేక పోతున్నామంటూ యజమానుల్లో భయాందోళన మొదలైంది. ఈ కారణంతో నియోజకవర్గం లోని బల్లికురవ మండల పరిధిలోని గ్రానైట్ క్వారీలు,గ్రానైట్ పాలిషింగ్ పరిశ్రమలు ఉన్న విషయం విధేయతమే. ఈ సందర్భంగా స్థానిక బల్లికురవ మండల పరిధిలోని వేమవరం నాలుగు రోడ్ల కూడలి వద్ద గ్రానైట్ అసోసియేషన్ నిర్వాహకులు గ్రానైట్ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున శనివారం నిరసన చేపట్టారు. గ్రానైట్ ఫ్యాక్టరీలను ఏఎంఆర్ సంస్థకు అప్పగించడం తగదని కార్మికులు నినాదించారు. ఈ నిరసన కారణంగా ఏయంఆర్ సంస్థ యజమానులు దుర్భాషలాడటంతో అక్కడున్న చెక్పోస్ట్ బాక్సులను కార్మికులు పడేయడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఇలాగే ఏఎంఆర్ సంస్థ కొనసాగిస్తే గ్రానైట్ యజమానులు పురుగుల మందు తాగి మరణించటమే మేలు అంటూ వారు వాపోతున్నారు . ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేస్తారని తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకున్నామని దారి చూపాల్సిన ప్రభుత్వమే మౌనంగా ఉంటుంన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని వెనక ఎవరు హస్తముందో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు. దీనిమీద కూటమి ప్రభుత్వ నాయకులు స్పందించి తమ బాధలను పరిష్కరించి గ్రానైట్ పరిశ్రమలు కార్మికుల కష్టాలను స్పందించాలి అని కోరారు. ఈ ఆందోళనా కార్యక్రమం లో సంతమాగులూరు, వేమవరం, గురుజేపల్లి గ్రానైట్ పరిశ్రమల యజమానులు, క్వారీ యజమానులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**కుంగ్ ఫూ వంటి ఆత్మరక్షణ విద్యలపై**


# యువత దృష్టి పెట్టాలి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 29 : చిలకలూరిపేట : ఆత్మరక్షణ విద్యల్లో కుంగ్ ఫూకు ఉన్న ప్రాధాన్యత, ఆదరణ ఎప్పటికీ తగ్గడం లేదని, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తో పాటు, నరేశ్ వంటి సినిమా నటులు, ఇతరు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ విద్యను ప్రోత్సహించడంలో విశేష కృషి చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటియువత ఈ విద్యపై ఆసక్తి పెంచుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం నరసరావుపేటలో న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన శిక్ష కులకు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ప్రముఖ నటులు నరేశ్ చేతులుమీదుగా నిర్వాహకులు బ్లాక్ బెల్ట్ లు అందచేయించారు. అటువంటి సంస్థ నేటి యువతకు కుంగ్ ఫూ ను చేరువ చేయడం అభినందించాల్సిన అంశమన్నారు. అన్నిరంగాల్లో యువ కులతో పోటీపడుతున్న నేటి యువతులు తమ స్వీయ రక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే వంటి విద్యలు నేర్చుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. నరసరావుపేటకు చెందిన ప్రముఖ నటి, దర్శకురాలు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డ్ గ్రహీత స్వర్గీయ శ్రీమతి విజయనిర్మల విగ్రహ ఏర్పాటుకు కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ ముందుకు రావడాన్ని స్వాగతి స్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. విజయనిర్మల విగ్రహ ఏర్పాటు కు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సం దర్భంగా ప్రత్తిపాటి నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, గట్టి నేని రమేష్, న్యూ మాంక్స్ కుంగ్ ఫూ నిర్వాహకులు తదితరులున్నా

# నూతన రైల్వే మార్గం.. నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుంది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 29 : చిలకలూరిపేట : పల్నాడు జిల్లాలోని ప్రధాన వాణిజ్య కేంద్రమైన చిలకలూరిపేటకు మంచి రహదారుల ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించినట్టే.. నూతన రైల్వే మార్గంపై కూడా దృష్టి పెట్టాలని, శావల్యాపురం నుంచి బాపట్లకు రైల్వే లైను ఏర్పాటు ఆవశ్యకతను కూటమి మరియు కేంద్ర ప్రభుత్వాలను సంప్రదించాలని బాపట్ల మరియు శావల్యాపురం రైల్వే సాధన సమితి సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును కోరారు. శనివారం ఆయన్ని తన నివాసంలో కలిసిన సభ్యులు, నూతన రైల్వే మార్గం విధివిధానాలు, సాధ్యాసాధ్యాలను వివరిస్తూ పల్నాడు ప్రాంతానికి కలిగే ప్రయోజనాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రత్తిపాటికి అందచేశారు. బాపట్ల-శావల్యాపురం రైల్వే లైన్ తో ప్రయాణ సౌకర్యంతో పాటు, నియోజకవర్గం వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుందిసభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి.. చిలకలూరిపేట పట్టణ కేంద్రం గుండా రైల్వే లైను నిర్మాణం జరిగితే నియోజకవర్గ ప్రజలకు ప్రయాణపరంగా, వాణిజ్యపరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ అంశంపై గతంలోనే తాను ప్రభుత్వాన్ని సంప్రదించానని, ఇప్పుడు మీరు కూడా కలిసిరావడం రైల్వే లైన్ ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేస్తుందన్నారు. హుబ్లీ, బెంగుళూరు నుంచి వచ్చే రైళ్లు, గూడ్సులు విజయవాడ-గుంటూరు



మార్గంలో కాకుండా బాపట్ల, రేపల్లె, మచిలీపట్నం, నరసాపురం చేరుకోవడానికి ఈ మార్గం తేలికగా ఉంటుందన్నారు.శావల్యాపురం %-% బాపట్ల రైల్వే లైను శావల్యాపురం, వెల్లల చెరువు, సంతమాగులూరు, కొండకావూరు, చిలకలూరిపేట, పెదనందిపాడు మీదుగా బాపట్లకు చేరుతుందన్నా రు. ఈ లైన్ అటు కాకినాడ, విజయవాడ చెన్నైకు, ఇటు బెంగుళూరు, హైదరాబాద్ లను అనుసంధానించే రైలు మార్గానికి చిలకలూరిపేట మంచి కేంద్రబిందువుగా నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. అంతేకాకుండా ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రమైన కోటప్పకొండ అభివృద్ధికి, భక్తుల రాక మరింత పెరగడానికి ఈ రైల్వే లైను దోహదం చేస్తుందన్నారు. కొండకావూరు నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలోని కోటప్పకొండకు వెళ్లడం భక్తులకు తేలికప్రయాణమే అవుతుందని, దీనిపై దేవాదాయశాఖను కూడా సంప్రదించి, రైల్వే లైను మార్గం సుగమమయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి సభ్యులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కొండవీడును కూడా ఈ మార్గంతో అనుసంధానించేలా చూస్తానన్నారు. రైల్వే సాధన సమితి సభ్యుల ఆలోచనలు, అభిప్రాయాలను స్వాగతించి, వారిని అభినందించిన ప్రత్తిపాటి. ఈ ప్రాజెక్టుపై నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లతో కూడా మాట్లాడాలని రైల్వే సాధనా సమితి సభ్యులకు సూచించారు. వారి సహకారంతో ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా ఐక్యగా ముందుకెళదామని ప్రత్తిపాటి సభ్యులకు సూచించారు. రైల్వే లైన్ అంశాన్ని వీలైనంత త్వరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి చిలకలూరిపేట వాసుల ఆకాంక్షలు నెరవేర్చ డానికి తనవంతు కృషి చేస్తానని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.ప్రత్తిపాటిని కలిసిన వారిలో శావల్యాపురం %-% బాపట్ల రైల్వే లైన్ సాధనా సమితి ప్రెసిడెంట్ గోగినేని నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గుడిపల్లి నాగభూషణం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలూరి శ్యామ్ మోహన్ రావు, సెక్రటరీ తోట బ్రహ్మస్వాములు, ట్రెజరర్ మరియు ప్రచార కార్యదర్శి వెల్లంపల్లి రాము (శ్రీరాములు) తదితరులు ఉన్నారు

**రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో**
**రెండవ స్థానం సాధించిన ప్రాడిజి విద్యార్థి ఎన్ కౌషిక్:**

పెన్ పవర్ బ్యూరో నవంబర్ 30:రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో జిల్లా కేంద్రమైన బాపట్ల ప్రాడిజి విద్యాలయ విద్యార్థి ఎన్ కౌషిక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానం కైవసం చేసుకుని వెండి పతకం సాధించాడని



ప్రాడిజి విద్యా లయ ప్రిన్సిపాల్ బ్రజేష్ కానూన్ గో తెలిపారు బాపట్ల జిల్లా లోని జె పంగులూరు చందలూరు గ్రామంలో జరిగిన 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో అండర్ 14 విభాగంలో కౌషిక్ పాల్గొని రెండవ స్థానం సాధించి వెండి పతకం కైవసం చేసుకున్నాడన్నారు ప్రాడిజి విద్యాలయ ప్రాంగణం లో కౌషిక్ కు ప్రిన్సిపాల్ బ్రజేష్ కానూన్ గో శనివారం అభినందన సభ ఏర్పాటు చేసి అభినందించారు రాబోయే రోజుల్లో కౌషిక్ జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించాలని కరెస్పాండెంట్ మాచాబత్తిని శ్రీనివాస రావు అన్నారు డైరెక్టర్స్ శ్రీనివాసరావు పార్థసారథి ఉదయ చంద్ర రావు వ్యాయామ ఉపాధ్యాయులు రత్నకుమార్ పద్మజ బాబూరావు సునీల్ వరలక్ష్మి మౌనిక నీలిమలు కౌషిక్ ను అభినందించారు.

# ఈరోజు కర్లపాలెం మండలం నర్రావారిపాలెం ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం జరిగింది

పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 29:కుల మత వర్గ వర్ణ పరంగా మనుషుల మధ్య వివక్ష ఉండరాదని, అందరూ ఉన్న అవకాశాలు ఉపయోగించుకొని చదువుకుని సమాజంలో ఉన్నత స్థానం లో ఉండాలని, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇంకా ఎవరికయినా లేనట్లయితే ధరఖాస్తు చేసుకోవలసినదిగా ఆర్డీవో గ్లోరియా చెప్పారు. ఎస్సీ ఎస్టీలు అన్యాయానికి గురి అయితే చట్టాలు ఉపయోగించుకొని రక్షణ పొందాలని డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాకీర్ పాషా, ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు, సీఐ హరికృష్ణ, ఎస్సై శివకుమార్, సోషల్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.



# మరో 20 వేల ఎకరాలకు భూ సేకరణ

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది రాష్ట్ర మంత్రివర్గం. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలు సేకరించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చేపట్టే గ్రామాలను మంత్రివర్గం పరిశీలించినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడానికి రెండోదశ భూసమీకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం (నవంబర్ 27) అన్నారు. రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న సంస్థలకు భూములు లేవని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ, రైల్వేస్టేషన్ నిర్మించేందుకు కూడా భూములు అవసరమని చెప్పారు. ఇవన్నీ వస్తేనే అమరావతి ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశ భూసేకరణ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు తీసుకుంది. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చే ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ భూమితో కలిపి రెండో దశలో 20 వేల ఎకరాల భూమిని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో భూసేకరణతో పాటు దాదాపు 25కుపైగా అజెండా అంశాలపై చర్చించారు.ఈ కేబినెట్ సమావేశంలో భూసేకరణ చేయబోయే ప్రాంతాలను పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎంద్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి వంటి ప్రాంతాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్యం, అభ్యంతరాలు వంటి అంశాలపై అధికారులు నివేదికలు సమర్పించినట్లు చెబుతున్నారు. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు , వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, ఎంద్రాయిలో 2,166 ఎకరాలు సేకరించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది.రైతుల వద్ద నుంచి సేకరించిన భూమితో పాటు ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సమాచారం. త్వరలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పటికే అమరావతి నిర్మాణానికి మొదటి విడతలో రైతుల నుంచి 34,000 ఎకరాలు సమీకరించారు. ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటికి అదనంగా 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం సీఆర్డీఏకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. అంటే.. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి మొత్తం దాదాపు 70,0 00 ఎకరాల భూమి సిద్ధమవుతోందన్నమాట.కాగా, రాజధాని రైతులతో గురువారం సచివాలంలో సమావేశమయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రెండున్నర గంటల పాటు సాగిన మీటింగ్‌లో రాజధాని అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. రైతులు సహకరించకపోతే.. అమరావతి ఒక మున్సిపాలిటీగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతి చిన్న విషయానికి సోషల్ మీడియాకు ఎక్కి రచ్చ చేయొద్దని, అంతర్గత విభేదాలతో సమస్యను పెద్దది చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. అమరావతి రైతుల్లో జేఏసీలు ఎక్కువగా ఉన్నాయని.. అందులో ఐకమత్యం లేదన్నారు. అందరూ ఒకేతాటిపై నిలబడి అమరావతి అభివృద్ధి కమిటీగా ఏర్పడాలని చంద్రబాబు సూచించారు.

# ఆ మూడు ఆస్పత్రులకు మంచి రోజులు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ప్రజారోగ్యం, ఆసుపత్రుల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా మూడు ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయించింది. పిఠాపురం, మంగళగిరి, చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఏపీ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి 22 కోట్ల 74 లక్షల రూపాయలు అదనపు నిధులు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి నుంచి దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి.ప్రజారోగ్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కీలక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతుల కల్పన, అధునాతన వైద్య చికిత్సలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మూడు నియోజకవర్గాలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని మూడు ఏరియా ఆస్పత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు కేటాయించింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి ఏపీ ప్రభుత్వం ఈ మేరకు రూ.22.74 కోట్లు అదనపు నిధులు కేటాయించింది. మంగళగిరి. పిఠాపురం ఏరియా ఆస్పత్రి , చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధి కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు ఏపీ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు మంగళగిరి ఏరియా ఆస్పత్రి సామర్థ్యం ప్రస్తుతం 30 పడకలు మాత్రమే. ప్రజా అవసరాల నేపథ్యంలో ఈ ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని.. ఈ ఆస్పత్రికి అదనంగా 73 పోస్టులు కేటాయించాలని నిర్ణయించారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా అదనపు పడకలు, అదనపు పోస్టుల కోసం రూ.52.20 కోట్లు కూడా కేటాయించారు. అలాగే మంగళగిరి ఏరియా ఆస్పత్రిని చినకాకాని వద్ద ఉన్న వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలంలో నిర్మించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనం పాడవటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు మంత్రి నారా లోకేష్ మంగళగిరి ఏరియా ఆస్పత్రి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ ఆస్పత్రిని కార్పొరేట్ వసతులతో నిర్మించాలని.. అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారు. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్.. రెండు అంతస్తులో నిర్మిస్తున్నారు.రోగులకు ఉపయోగపడేలా ఆస్పత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నారు. విశాలమైన పార్కింగ్ స్థలం కేటాయించనున్నారు. ఈ ఏరియా ఆస్పత్రికి మంగళగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి చికిత్స కోసం ప్రజలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రోగులతో పాటుగా వారి బంధువుల కూడా అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాట్లు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనితో పాటుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం ఏరియా ఆస్పత్రికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.


# మారనున్న సింహాచలం రూపురేఖలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన జరిగింది. నాల్కో సంస్థ సీఎస్ఆర్ కింద్ ఇచ్చిన రూ. 1.58 కోట్ల నిధులతో చేపట్టిన షెడ్లకు శంఖుస్థాపన చేశారు. ఇక కోల్‌కతాకు చెందిన ఓ భక్తుడు ఇచ్చిన రూ. 45 లక్షల విరాళంతో తొలిపావంచా వద్ద నిర్మించనున్న షెడ్డుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. అంతేకాకుండా రూ. 3 కోట్లతో నిర్మించిన టీఎంఎస్ షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచల ఆలయ ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు.రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల్లో ఒకటిగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం వెలుగొందుతోంది. విశాఖపట్నం జిల్లాలో కొలువై ఉన్న సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఆయితే ప్రస్తుతం ఈ ప్రసిద్ధ ఆలయం రూపురేఖలు మారుతున్నాయి. భక్తులు ఇచ్చిన విరాళాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి.. రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు నిర్మించారు.కాగా, ఈ టీఎంఎస్ షెడ్డు ప్రారంభోత్సవం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి గణబాబు పాల్గొన్నారు. టీఎంఎస్ షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. కేవలం వంద రోజుల వ్యవధిలో.. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని చెప్పారు. దాతలకు, గుత్తేదారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.ఈ షెడ్డు ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమాల్లో గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచలం దేవస్థానంలో వైసీపీ పాలనలోని అవశేషాలను తొలగిస్తామన్నారు. గత ప్రభుత్వంలోని కొందరు సింహాచల క్షేత్రాన్ని వివాదాలకు చిరునామాగా మార్చారని.. తాము ఈ దేవస్థానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. అంతేకాకుండా గత కొన్నాళ్లుగా స్వామివారి ఆభరణాల లెక్కల్లో తేడాలు వస్తున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఉద్యోగుల వ్యవహారాలు, తదితర ఆరోపణలు ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రసాద్ పథకం పనులు త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు.సింహాచల కొండపై విరాళాలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. అందులో లోవతోటలో రూ. 98 లక్షలతో, ఆలయ ప్రాకారం చుట్టూ రూ. 60 లక్షలతో.. నాల్కో సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో చేపట్టిన షెడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. దాంతో పాటు కోల్‌కతాకు చెందిన దాత ఇచ్చిన విరాళంతో కొండ దిగువన తొలిపావంచా దగ్గర రూ. 45 లక్షలతో నిర్మించనున్నారు

# కూటమి చేతికి మండలి

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. వారి రాజీనామాలు విషయంలో కోర్టు నాలుగు వారాల పాటు గడువు విధించింది. జయ మంగళం వెంకట్రమణ కోర్టును ఆశ్రయించడంతో ఈ మేరకు తీర్పు వచ్చింది. దీంతో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం శాసనమండలి చైర్మన్ పై ఏర్పడింది. గత ఏడాది కాలంగా ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం నలుగుతూనే ఉంది. వైసీపీ రాజకీయ అవసరాల కోసం శాసనమండలి అవసరం. చైర్మన్ మోసేన్ రాజు ఆ పార్టీకి చెందిన నేత కావడంతో హై కమాండ్ నుంచి ఇంతవరకు ఎమ్మెల్సీల రాజీనామా పై ఆదేశాలు రాలేదు. దీంతో చైర్మన్ సైతం ఆ రాజీనామాలను ఆమోదించలేదు. అయితే ఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. ఇప్పుడు అదే శాసనమండలి ఆయనకు అక్కరకు వస్తోంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళ వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జాకీయా ఖానం తదితర ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. అయితే రాజీనామా ఆమోదానికి నోచుకోకపోవడంతో వారు తమకు నచ్చిన కూటమి పార్టీల్లో చేరారు. అయితే ఇందులో జనసేనలో చేరిన జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించారు. నాలుగు వారాల్లో ఒక నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. అయితే రాజీనామాలను ఆమోదించిన మరుక్షణం మరికొంతమంది రాజీనామా చేసే అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గిపోయినట్టేఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 151 సీట్లతో ఘనవిజయం సాధించింది. అయితే అప్పటికే తెలుగుదేశం పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఆ పార్టీ నేత మండలి చైర్మన్ గా ఉండేవారు. కీలక బిల్లులతో పాటు వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలకు శాసనమండలిలో తెలుగుదేశం పార్టీ అభ్యంతరాలు చెప్పేది. బిల్లులను అడ్డగించేది. దీంతో జగన్మోహన్ రెడ్డి ఏకంగా శాసనమండలిని రద్దు చేయాలని కోరుతూ కేంద్రానికి నివేదిక ఇచ్చారు. అయితే అప్పట్లో కేంద్రం దీనికి సమతం తెలపలేదు. అప్పట్లో కేంద్రం అనుమతి ఇచ్చి ఉంటే ఇప్పటికే రద్దు జాబితాలో శాసనమండలి చేరిపోయేది.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి అనుకూలంగా పనిచేసారని రఘురాజు అనే వైసిపి ఎమ్మెల్సీ పై వేటు వేశారు చైర్మన్ మోసేన్ రాజు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా ఉన్న రఘురాజు పై వేటు పడడంతో ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికకు సిద్ధపడింది. కానీ కోర్టు స్టే విధించడంతో ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. అయితే స్వయంగా ఎమ్మెల్సీలు రాజీనామా చేస్తే మాత్రం చైర్మన్ ఆమోదం తెలపడం లేదు. అయితే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించడంతో.. కోర్టు ఇచ్చే ఆదేశాలు కీలకంగా మారనున్నాయి. ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం తెలిపితే మాత్రం శాసనమండలిలో మిగతా ఎమ్మెల్సీలు సైతం రాజీనామా బాటకు అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలి సైతం టిడిపి కూటమికి చిక్కినట్టే.

# తిరుమలలో ఏం జరుగుతోంది..

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆ రెండు కేసులు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తున్నాయ్. కోట్లాది మంది భక్తుల విశ్వాసం..భక్తుల కొంగుబంగారంగా ఉన్న తిరుమల శ్రీవారి..కొండ చుట్టూ తిరుగుతున్న ఆ రెండు ఇష్యూస్‌పై రచ్చ కంటిన్యూ అవుతోంది. పరకామణి చోరీ కేసు అయితే బిగ్ టర్న్ తీసుకుంది. పరకామణి చోరీ కేసులో నిందితులను ఎప్పుడో గుర్తించారు. అతడి ఆస్తులపై దర్యాప్తు నడుస్తోంది. కీలక సాక్షిగా ఉన్న సతీష్‌కుమార్ అనే అధికారి అనుమానాస్పద మృతి చెందడంతో పరకామని కేసు క్లైమాక్స్‌లో బిగ్ టర్న్ తీసుకున్నట్లు అయ్యింది.ఇక హుండీ చోరీ కేసులో టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరెడ్డి, టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ విచారించింది. ప్రశ్నలు వేసి ఏం జరిగిందనే దానిపై ఆరా తీసింది. పరకామణి చోరీ చేసిన రవికుమార్ ఆస్తుల జప్తులో ఏం జరిగింది.? ఎంత చోరీ జరిగితే..ఎన్ని ఆస్తులు జప్తు చేశారు.? రాజీ కుదర్చిందెవరు.? ఎవరి ఒత్తిడి వల్ల ఇదంతా చేశారని.? ఆరా తీస్తుంది సీఐడీ. నిందితులతో భూమన, ధర్మారెడ్డి, వైవీసుబ్బారెడ్డికి ఉన్న లింకులపై కూపీ లాగుతోంది. ఈ క్రమంలోనే సంచలనం సృష్టించిన టీటీడీ పరకామణి కేసులో దర్యాప్తును స్పీడప్ చేశారు సీఐడీ అధికారులు. టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ మూడుసార్లు ప్రశ్నించిందిపరకామణిలో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని కాపాడేందుకు గత ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులే దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారని, చివరకు కేసు పెట్టినా కూడా లోక్ అదాలత్‌లో కొట్టేసేలా ఒత్తిడి తెచ్చారని ఆరోపణలున్నాయి. ఇదంతా జరగడానికి కోట్లు చేతులు మారాయనే అభియోగాలు లేకపోలేదు. ఈ క్రమంలో అన్ని కోణాల్లో దర్యాప్తు అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసు అతిపెద్ద చిక్కుముడిగా మారింది. కీలక సాక్షి లేటెస్ట్‌గా మృతి చెందడంతో కేసు మరింత జఠిలం అవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయ్. పరకామణి కేసులో

కూడా మరోసారి వైవీ సుబ్బారెడ్డికి సీఐడీ నుంచి పిలుపురావడం రకరకాల చర్చకు దారితీస్తోంది.ఇక తిరుమల కల్తీ నెయ్యి కేసు కూడా కొత్త టర్న్ తీసుకుంటోంది. సుప్రీం ఆదేశాలతో ఏర్పాటైన స్పెషల్ సిట్..ఇప్పటికే టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారించింది. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నను అరెస్ట్ చేసింది. లేటెస్ట్‌గా వైవీ సుబ్బారెడ్డిని కూడా హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో ప్రశ్నించింది స్పెషల్ సిట్ టీమ్. అయితే 2019 నుంచి 2014 వరకు జరిగిన నెయ్యి సరఫరాపై మాత్రమే ఎందుకు విచారణ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు వైవీ సుబ్బారెడ్డిపదేళ్లలో నెయ్యి సప్లైపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. లడ్డూ ఆరోపణలపై పాలీ గ్రాఫ్ పరీక్షకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన సుబ్బారెడ్డి..రాజకీయాలకు ఆలయాలను వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వామివారి లడ్డూ ప్రసాద విషయంలో తనపై విషప్రచారం చేస్తున్నారని..కల్తీ నెయ్యి వ్యవహారంలో లైడిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమని అంటున్నారు వైవీ సుబ్బారెడ్డి. తనకు కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఉండగా..నెయ్యిలో అవినీతి ఎందుకు చేస్తానని ప్రశ్నిస్తున్నారు. పరకామణి విషయంలో ఏం జరిగిందో తనకు తెలియదంటున్న వైవీ సుబ్బారెడ్డి..శ్రీవారి సేవలో నీతి నిజాయితీతో పనిచేశానని చెప్తున్నారు.అటు దర్యాప్తు సంస్థల విచారణ కొనసాగుతుండగానే..ఏపీ ప్రభుత్వం మాత్రం నిందితుల పట్ల కఠినంగా ఉంటామని తేల్చి చెబుతోంది. తప్పుచేసిన వారిని శ్రీవారు వదిలిపెట్టరని..శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరిస్తోంది. అయితే కల్తీ నెయ్యి కేసులో సిట్..పరకామణి కేసులో సీఐడీ దర్యాప్తు స్పీడప్ అవడం ఉత్కంఠ రేపుతోంది. ఓవైపు విచారణ కొనసాగుతుండగానే..ఓవైపు కల్తీ నెయ్యి..ఇంకోవైపు పరకామణి వ్యవహారంపై.. కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.సమయం, సందర్భం దొరికినప్పుడల్లా కూటమి లీడర్లు రియాక్ట్ అవడం..తామేం తప్పు చేయలేదని వైసీసీ లీడర్లు వివరణ ఇచ్చుకుంటుండం..హాట్ టాపిక్‌గా నడుస్తోంది. పరకామణి కేసుతో పాటుకల్తీ నెయ్యి ఇష్యూలో కూడా వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఇద్దరు విచారణను ఫేస్ చేస్తుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. భూమన కరుణాకరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి చుట్టూ ఈ రెండు కేసుల విచారణ కొనసాగుతుండటం బర్నింగ్ టాపిక్ అవుతోంది.అయితే ఈ ముగ్గురు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. భూమన వైఎస్సార్ నుంచి జగన్ వరకు వాళ్ల ఫ్యామిలీ వెంట నడిచిన నేత. ఇక ధర్మారెడ్డి వైసీపీ హయాంలో టీటీడీలో అన్నీ తానై వ్యవహరించారు. ఈ ముగ్గురిని కార్నర్ చేసి..జగన్‌ను రాజకీయంగా వీక్ చేయాలని కూటమి కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది వైసీపీ. పరకామణి కేసు..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో కన్‌క్లూజన్ ఎప్పుడో వేచి చూడాలి మరి

# 3 లక్షల కోట్లు దాటిన వైజాగ్ డేటా సెంటర్

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ల హబ్గా రూపుదిద్దుకుంటోంది. టెక్ దిగ్గజాలు, ప్రపంచ స్థాయి సంస్థలు ఇక్కడ డేటా సెంటర్ల ఏర్పాటుకు క్యూ కట్టడంతో, మొత్తం పెట్టుబడులు ఏకంగా రూ. 3 లక్షల కోట్లకు పైగా చేరినట్లు తెలుస్తోంది.తాజాగా ఈ పెట్టుబడుల సునామీకి ఊతం ఇస్తూ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో భారీ అడుగు వేసింది. రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ , డిజిటల్ రియాల్టీ వంటి సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైన ‘డిజిటల్ కనెక్షన్’ విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం గల అత్యాధునిక ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించనుంది.ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ జాయింట్ వెంచర్ సుమారు రూ. 98,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. 1,000 మెగావాట్ల హైపర్‌స్కేల్ ఏఐ డేటా సెంటర్. సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేయనున్నారు.

2030 నాటికి ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా. రిలయన్స్‌తో పాటు ఇప్పటికే ప్రపంచ దిగ్గజ సంస్థలు విశాఖలో భారీ పెట్టుబడులు ప్రకటించాయి. దాదాపు రూ. 1.35 లక్షల కోట్లకు పైగా పెట్టుబడితో 1 %+ఔ% సామర్థ్యం గల ఏఐ డేటా సెంటర్. రూ. 1.10 లక్షల కోట్లతో డేటా సెంటర్ల నిర్మాణం. రూ. 16,000 కోట్ల పెట్టుబడితో 550 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్ల కాంప్లెక్స్. సబ్‌సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిఫీతో కలిసి 500 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ (రూ. 15,266 కోట్లు)మొత్తంగా, రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి 6,000 మెగావాట్ల డేటా సెంటర్‌ల సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 3.65 గిగావాట్లకు పైగా ఒప్పందాలు కుదిరాయి. ఈ భారీ పెట్టుబడులతో విశాఖపట్నం రానున్న రోజుల్లో భారతదేశ ‘డేటా రాజధాని’గా అవతరించడం ఖాయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీని ద్వారా వేల సంఖ్యలో కొత్త ఉద్యోగాలు, నూతన సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రంగా వైజాగ్ మారనుంది.

# అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం ఆయనకు అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలుగా మారే అవకాశాలున్నాయి. నిధుల కొరతతో పాటు సంక్షేమాన్ని అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది. ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను తిప్పికొట్టాలన్న ప్రయత్నంలో ఆయన ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పేశారు. మహిళలకు నెలకు పదిహేను వందల రూపాయలు ఆడబిడ్డ పథకం కింద.. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీని ప్రతిపక్ష వైసీపీ పదే పదే గుర్తు చేస్తుంది.రెండు పథకాలు అమలు చేయాలంటే అంత సులువు కాదు. ఆడబిడ్డ పథకం అమలు చేయాలంటే ప్రభుత్వానికి చెందిన ఆస్తులు అమ్మాల్సిందేనని

అచ్చెన్నాయుడు గతంలో చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలి. అర్హులు ఎందరు? ఎవరికి ఇస్తారన్న దానిపై పథకం క్లిక్ అయ్యేది ఆధారపడి ఉంటుంది. ఏదో కొందరికి ఇచ్చామని మమ అనిపించడానికి వీలులేదు. మహిళల్లో ఒకరికి వచ్చి పది మందికి పథకం రాకపోతే ఇరవై మంది వ్యతిరేకమవుతారు. నిరుద్యోగ భృతి కూడా అంతే. అది అమలుకు సాధ్యమయ్యే హామీ కాదు. నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వాలంటే ఖజానా సరిపోదు. అందుకే చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.గతంలో సంక్షేమంపై చంద్రబాబు ఎన్నడూ ఇలా టెన్షన్ పడలేదు. ఆయన దృష్టంతా అభివృద్ధిపైనే ఉంది. గత ప్రభుత్వం అప్పులు చేసిందని, విధ్వంసం నుంచి బయటపడేస్తున్నామని చెప్పాలనుకున్నా కుదిరే పని కాదు. ఎందుకంటే ఇప్పటికే రెండేళ్ల సమయం పూర్తయింది. ప్రస్తుతం గ్రౌండ్ చేసిన హామీలను అమలు చేయడానికే అప్పులు చేయాల్సి వస్తుంది.

ప్రతి నెల అప్పుల కోసం ఢిల్లీ వైపు చూడాల్సి వస్తుంది. మరొకవైపు రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం వంటివి కూడా సవాలుగా మారుతున్న సమయంలో చంద్రబాబు నాయుడు ఈ రెండు పథకాలను అమలు చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి తలకిందులు తపస్సు చేసినా సాధ్యం కాదన్నది ప్రతిపక్షం ఆలోచన. అందుకే ఆరెండింటిపైనే ఎక్కువగా విమర్శలు చేస్తున్నారు. మరి చంద్రబాబు ఈ రెండు పథకాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి

## క్రికెట్ ప్రియులకు గుడ్ న్యూస్.. WPL షెడ్యూల్ రిలీజ్.. తొలి మ్యాచ్ ఎవరెవరి మధ్య అంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ప్రియులకు గుడ్ న్యూస్ గుడ్ న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు డబ్ల్యూపీఎల్-2026 పూర్తి షెడ్యూల్?ను శనివారం (నవంబర్ 29) బీసీసీఐ ప్రకటించింది. 2026, జనవరి 9వ తేదీన డబ్ల్యూపీఎల్ టోర్నీకి తెర లేవనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తొలి మ్యాచ్?లో తలపడనున్నాయి. ఈ ఓపెనింగ్ మ్యాచ్?కు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం అతిథ్యం ఇవ్వనుంది. 2025, ఫిబ్రవరి 5వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 28 రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ ముంబై, వడోదరలోని రెండు వేదికలలో జరగనుంది. తొలి 11 మ్యాచులు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనుండగా.. ఫిబ్రవరి 3న జరిగే ఎలిమినేటర్, ఫైనల్‌తో సహా టోర్నమెంట్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు వడోదరలోని కోటంబి స్టేడియం అతిథ్యం ఇవ్వనుంది. పురుషుల అండర్-19 ప్రపంచ కప్, పురుషుల T20 ప్రపంచ కప్ వంటి అంతర్జాతీయ టోర్నీలకు క్లాష్ కాకుండా పకడ్బందీగా డబ్ల్యూపీఎల్ షెడ్యూల్ రూపొందించారు. ఇక.. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ మూడవ టైటిల్‌పై కన్నేయగా.. మూడు సీజన్లలో రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ఎలాగైనా టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మరోవైపు ఆర్సీబీ రెండోసారి డబ్ల్యూపీఎల్ విజేతగా నిలవాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా టైటిల్ రౌండ్‌కు చేరుకోని గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్జ్ ఈసారి టైటిల్ గెలవాలనే కసితో బరిలోకి దిగుతున్నాయి.

## ఫ్యూచర్ గురించి ఊహాగానాలు పట్టించుకోవద్దు.. ముందు మేం చెప్పినట్లు చెయ్: రోహిత్‌కు BCCI మెసేజ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్టులు, టీ20 లకు గుడ్ బై చెప్పిన రోహిత్ శర్మ ఫ్యూచర్ పై క్రికెట్ ఫ్యాన్స్ లో చాలా రోజులుగా గందరగోళం నెలకొంది. 2027 వరల్డ్ కప్ లో హిట్ మ్యాన్ ఉంటారా..? ఉండరా..? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతూనే ఉన్నాయి. ఈ విషయంలో బీసీసీఐ రోహిత్ శర్మకు క్లారిటీ ఇచ్చింది. అందుకు సంబంధించి డైరెక్ట్ మెసేజ్ పంపడం చర్చనీయాంశంగా మారింది. రోహిత్ శర్మ 2024 జూన్ 29న టీ20 లకు, 2025 మే 7న టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత ఇంటర్నేషన్ క్రికెట్ లో రోహిత్ ఫ్యూచర్ ఎలా ఉండబోతుందనే చర్చలు కొనసాగుతున్న వేళ.. బీసీసీఐ రోహిత్ తో మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫామ్, ఫిట్నెస్ కారణంగా రోహిత్ పై వేటు పడుతుందనే చర్చలు నడుస్తున్న వేళ.. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో.. ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ చేయటమే కాకుండా టోర్నమెంట్ లో టాప్ స్కోరర్ గా నిలిచి ఆశ్చర్యపరిచాడు హిట్ మ్యాన్. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ కు మళ్లీ జాయిన్ అవుతున్నాడు. రాంచీ, రాయిపూర్, వైజాగ్ లో నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీలలో సౌతాఫ్రికాతో వన్డేలు ఉన్నాయి. వన్డేల ముందు బీసీసీఐ రోహిత్ మాట్లాడటం ఆసక్తిగా మారింది.

**బీసీసీఐ ఏం చెప్పింది..?**

సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ముందు నవంబర్ 29న రోహిత్ కు మెసేజ్ పంపింది బీసీసీఐ. ఈ సందర్భంగా ఫిట్ నెస్, పర్ఫార్మెన్స్ పైనే ఫోకస్ చేయమని.. ఫ్యూచర్ గురించిన ఊహాగానాలను పట్టించుకోవద్దని సూచించింది. ఆస్ట్రేలియా సిరీస్ లో చూపిన అగ్రెసివ్ బ్రాండ్ క్రికెట్ ను కంటిన్యూ చేయాలని రోహిత్ కు చెప్పింది. రోహిత్ ఫియర్లెస్ బ్యాటర్. ఆస్ట్రేలియాలో కండిషన్స్ దారుణంగా ఉంటాయి. అయినప్పటికీ సిరీస్ లో హైయెస్ట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అదే విధంగా ప్రస్తుత సిరీస్ లో కోహ్లీతో కలిసి టీమిండియాను లీడ్ చేయాలని సూచించింది. యంగ్ బ్యాటర్స్ లో కాన్ఫిడెన్స్ నింపాల్సిందిగా సూచించింది.

**సౌతాఫ్రికా సిరీస్ తర్వాత రోకో ఫూచర్ పై నిర్ణయం:**

2027 వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని రోహిత్, కోహ్లీ ఫ్యూచర్ పై దృష్టి సారించిన బీసీసీఐ.. సౌతాఫ్రికాతో సిరీస్ తర్వాత ఈ అంశంపై మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. వాళ్ల ఫ్యూచర్ గురించి క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని.. బీసీసీఐ కి చెందిన వర్గాలు తెలిపాయి.

## రెండు వేదికల్లో డబ్ల్యూపీఎల్ 2026 మ్యాచ్‌లు..

- **జనవరి 9న డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ ప్రారంభం**
- **తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢీ**
- **నవీ ముంబై, వడోదర నగరాల్లో మ్యాచ్‌ల నిర్వహణ**
- **ఫిబ్రవరి 5న వడోదరలో ఫైనల్ పోరు**
- **తొలిసారిగా జనవరి-ఫిబ్రవరి నెలల్లో టోర్నీ**






**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి ( శనివారం విడుదల చేసింది. ఈ మెగా టోర్నీ జనవరి 9న ప్రారంభం కానుండగా, తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, 2024 విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ ఆరంభ మ్యాచ్‌కు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదిక కానుంది. ఈ సీజన్‌లోని మ్యాచ్‌లను రెండు నగరాల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో భాగంగా జనవరి 9 నుంచి 17 వరకు నవీ ముంబైలో 11 మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం టోర్నీ గుజరాత్‌లోని వడోదరకు షిఫ్ట్ అవుతుంది. ప్లేఆఫ్స్‌తో సహా మిగిలిన 11 మ్యాచ్‌లకు వడోదరలోని కోటంబి స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 5న ఫైనల్ మ్యాచ్‌ను కూడా ఇక్కడే నిర్వహిస్తారు.

లీగ్ దశ ఫిబ్రవరి 1న ముగియనుండగా, పాయింట్ల పట్టికలో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఫిబ్రవరి 3న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. టేబుల్ టాపర్‌గా నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. గత మూడు సీజన్లుగా ఫిబ్రవరి-మార్చి నెలల్లో జరిగిన ఈ టోర్నీ, అంతర్జాతీయ మ్యాచ్‌లతో క్లాష్ కాకుండా ఉండేందుకు ఈసారి జనవరి-ఫిబ్రవరి విండోలో నిర్వహిస్తున్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన మెగా వేలం తర్వాత జట్లు మరింత బలంగా మారాయని, ఈ సీజన్ మరింత ఆసక్తికరంగా సాగుతుందని బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా తెలిపారు. ఇప్పటివరకు జరిగిన సీజన్లలో ముంబై ఇండియన్స్ రెండుసార్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకసారి టైటిల్ గెలుచుకోగా, ఢిల్లీ క్యాపిటల్స్ మూడుసార్లు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

## రుక్మిణి ఖాతాలో మూడు పాన్ ఇండియాలు



మృణాల్ ఠాకూర్ యొక్క తాజా ఫ్యాషన్ ఎంపిక



ఇటీవలి కాలంలో రష్మిక మందన్న, కియరా అద్వాణీ, శ్రీలీల లాంటి పాపులర్ పేర్లు మాత్రమే వింటున్నాం. అలాంటి సమయంలో రేస్ లోకి దూసుకొచ్చింది రుక్మిణి వసంత్. ఈ బ్యూటీ కాంతార 2లో రాకుమారి పాత్రలో అద్భుత అభినయంతో ఆకట్టుకుంది. కాంతార 2 బాక్సాఫీస్ వద్ద దాదాపు 800కోట్లు వసూలు చేసింది.ఈ సినిమాతో పాటు, యష్‌తో %-%టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్%-%, జూనియర్ ఎన్టీఆర్ తో మోస్ట్ అవైటెడ్ %చీ=%నీల్ ప్రాజెక్టులోను నటిస్తోంది. రుక్మిణి కెరీర్ ఇటీవల కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని, ఇద్దరు బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్లతో సినిమాలు తన రేంజును అమాంతం పెంచేస్తాయని కూడా అంచనా వేస్తున్నారు. రెండు క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో చేరతాయని కూడా ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో పాటు మరో పెద్ద స్టార్ తో పాన్ ఇండియన్ సినిమాకి రుక్మిణి సంతకం చేయబోతోందన్న గుసగుస కూడా వినిపిస్తోంది.ఇక రుక్మిణి గురించి తెలుసుకోవాల్సిన చాలా విషయాలున్నాయి. ఈ భామ ఇకపై ఒకసారి ఒక విషయంపై మాత్రమే దృష్టి సారిస్తానని చెప్పింది. ఫోన్‌లు మన దృష్టిని చెదరగొట్టగలవు. కాబట్టి కొన్నిసార్లు నేను జర్నల్ లేదా స్కెచ్ చేసాను. పాత్ర నుండి భావోద్వేగపరంగా కొట్టుకుపోకుండా ఒక వస్తువుపై ఘాఢంగా దృష్టి పెట్టడానికి స్కెచింగ్ నాకు చాలా సహాయపడిందని రుక్మిణి తెలిపింది.రుక్మిణి నటనలోకి అడుగుపెట్టడానికి చాలా కాలం ముందు నుండి కథలను చాలా ప్రేమిస్తుంది. తన బాల్యం లోనే అమర్ చిత్ర కథ - టింకిల్ కామిక్స్ చదివిన రోజులను గుర్తు చేసుకుంది. స్వచ్ఛమైన హాస్యం కోసం, డెర్రీ గర్ల్స్ ఆమె ఎంపిక. తనకు %-%ఓం శాంతి ఓం%-% ఇష్టమైన చిత్రం అని కూడా చెప్పింది. ఇది పరిశ్రమను ప్రేమ సహా ఎప్పుడూ ద్వేషం నుంచి బయటపడేలా చేస్తుంది. నేను దానిని చూసిన ప్రతిసారీ కొత్తదాన్ని కనుగొంటాను అని రుక్మిణి చెప్పింది.



అబ్బురపరిచే రెడ్ డ్రెస్‌లో సారా అలీ ఖాన్ స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com